




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 19 జనవరి 2026 16 పేజీలు




- మున్సిపల్ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్
- ఫిబ్రవరిలో నిర్వహించేందుకు కేబినెట్ ఆమోదం
- గోదావరి పుష్కరాలు, హైదరాబాద్ మెట్రో,
- కొత్త విద్యాసంస్థలు, రోడ్లు, ఇరిగేషన్‌పై కీలక నిర్ణయాలు
- మేడారంలో కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు

## వనదేవతల ఆశీస్సులతో

# రాష్ట్రాభివృద్ధి

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త : దక్షిణాది కుంభమేళా గా పేరు పొందిన మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణం పునప్రతిష్ట కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం సాయంత్రం మేడారం చేరుకున్నారు. ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇదేగాక మరికొన్ని అంశాలపై ములుగు జిల్లా మేడారంలో ఆదివారం నిర్వహించిన కేబినెట్ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో తెలంగాణ రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. కేబినెట్ ఆమోదంతో రాష్ట్రంలోని ప్రధాన అభివృద్ధి, పబ్లిక్ ప్రాజెక్టులపై కీలక నిర్ణయాలు కూడా తీసుకోవడం జరిగింది.

## మున్నేరు లింక్ కెనాల్ ప్రాజెక్టుతో

# జలదోపిడి

పాలేరుకు సాగర్,సీతారామ ప్రాజెక్ట్ నుండి నీళ్లు వస్తున్నా...

మున్నేరు నీరు మళ్లిస్తారా..!.. స్థానిక ఎమ్మెల్యే మోనమేలా...!

నీరు మీది...! మునక మాదా..! అంటూ రైతుల ఆందోళన...



బయ్యారం, ప్రభాత వార్త : బయ్యారం గార్ల మండలాల సరిహద్దులు ముల్కనూరు,కురవి మండలం గుండ్రాతిమడుగు పరివాహక అలిగేరు, పాఖాల వాగులు కలిసే ప్రాంతాన్ని మున్నేరు ప్రాంతంగా పిలుస్తారు. 1989 సంలో మర్రి చెన్నారెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలో ప్రాజెక్టు సంబంధించిన సర్వే పూర్తి చేసినట్లు సమాచారం. మున్నేరు ప్రాజెక్టు నిర్మాణానికి గత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి మున్నేరు ప్రాజెక్టుకు 2009లో జీవో నెంబర్ 10 76 ద్వారా 131.67 కోట్లు నిధులు మంజూరు చేస్తూ జిఓ కాపి విడుదల చేసింది.రాజశేఖర్ రెడ్డి మరణంతో మున్నేరు ప్రాజెక్టు ఫైలు అడుగున పడటంతో అందరూ ఇప్పట్లో మున్నేరు ప్రాజెక్టు సాధ్యం కాదని భావించారు.

2లో




# వనదేవతల ఆశీస్సులతో రాష్ట్రాభివృద్ధి

## మేడారం శాశ్వత అభివృద్ధి పనులను పర్యవేక్షించిన సీఎం

## మూడు కోట్ల మంది భక్తులు రానున్నారన్న మంత్రి సీతక్క

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త** : దక్షిణాది కుంభమేళా గా పేరు పొందిన మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణం పునప్రతిష్ఠ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం సాయంత్రం మేడారం చేరుకున్నారు. వీరికి ధనసరి సీతక్క, అడ్లూరి లక్ష్మణ్, విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబా బాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, దొంతి మాధవ రెడ్డి, డాక్టర్ మురళి నాయక్, యశస్విని రెడ్డి, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, స్టేట్ ఫైనాన్స్, ఆయిల్ ఫెడ్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, జంగా రాఘవరెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ప్రాజెక్ట్ డైరెక్టర్ చిత్రా మిశ్రా తదితరులు ఘన స్వాగతం పలికారు పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద గౌరవ వందనం స్వీకరించిన సీఎం, మేడారంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జంపన్నవాగు వద్ద స్నాన ఘాట్లను పరిశీలించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సమ్మక్క-సారలమ్మ మహాజాతర-2026, ఆలయ పునఃప్రతిష్ఠాపన ప్రారంభోత్సవం సందర్భంగా మేడారానికి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి వనదేవతల సన్నిధిలో అభివృద్ధికి శంఖారావం చేశారు. మేడారం మహాజాతరను ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో శాశ్వత అభివృద్ధి పనులకు భారీగా నిధులు కేటాయించినట్లు వెల్లడించారు. మేడారం గద్దెల విస్తీర్ణం పెంపు, రాతితో శాశ్వత కట్టడాల నిర్మాణానికి రూ.101 కోట్లు, జాతర పరిసరాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి మరో రూ.150 కోట్లు ప్రభుత్వం కేటాయించినట్లు సీఎం స్పష్టం చేశారు. భక్తుల సంఖ్యను దృష్టిలో పెట్టుకుని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఈ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. మేడారంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జంపన్నవాగు వద్ద ఏర్పాటు చేసిన స్నాన ఘాట్లను పరిశీలించి, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే చిలుకల గుట్ట, హరిత హోటల్, గిరిజన మ్యూజియం, ఆర్టీసీ జంక్షన్ వద్ద కొనసాగుతున్న పనులను పరిశీలించి, వసతి, రవాణా, పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక వసతుల్లో ఎలాంటి లోపాలు ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ధనసరి సీతక్క మాట్లాడుతూ మేడారం మహాజాతరను దృష్టిలో పెట్టుకుని చేపడుతున్న శాశ్వత అభివృద్ధి పనులు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక కార్యక్రమమని సీఎంకు వివరించారు. ఈ జాతరకు సుమారు మూడు కోట్ల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా వివిధ కూడళ్లలో ఏర్పాటు చేసిన కళా రూపాలను సీఎం ఆసక్తిగా తిలకించారు. అనంతరం క్యాబినెట్ మీటింగ్ లో పాల్గొన్నారు. నూతన గద్దెల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమ్మక్క సారలమ్మ మహా జాతర ఉత్సవ వేడుకలలో గిరిజన సాంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సమావేశంలో మంత్రులు, సీఎం ప్రసంగించారు. సోమవారం ఉదయం ఏడు గంటలకు సమ్మక్క సారలమ్మ గద్దెల పునః ప్రతిష్టాపన కార్యక్రమంలో సీఎం, మంత్రులు పాల్గొననున్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్

## ఫిబ్రవరిలో నిర్వహించేందుకు కేబినెట్ ఆమోదం

## గోదావరి పుష్కరాలు, హైదరాబాద్ మెట్రో, కొత్త విద్యాసంస్థలు, రోడ్లు, ఇరిగేషన్‌పై కీలక నిర్ణయాలు

## మేడారంలో కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త** : ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇదేగాక మరికొన్ని అంశాలపై ములుగు జిల్లా మేడారంలో ఆదివారం నిర్వహించిన కేబినెట్ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో తెలంగాణ రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. కేబినెట్ ఆమోదంతో రాష్ట్రంలోని ప్రధాన అభివృద్ధి, పబ్లిక్ ప్రాజెక్టులపై కీలక నిర్ణయాలు కూడా తీసుకోవడం జరిగింది.

### కేబినెట్ నిర్ణయాలు :

**మున్సిపల్ ఎన్నికలు:** 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో 2996 వార్డులు/డివిజన్లలో ఎన్నికలు జరగనున్నాయి. డెడికేటెడ్ కమిషన్ రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తి చేసింది. రంజాన్, శివరాత్రి పండుగలకు ఇబ్బంది లేకుండా షెడ్యూల్ రూపొందించాలనిచ్చారు. గోదావరి పుష్కరాలు 2027 (జూలై 27–ఆగస్టు 3) :బాసర–భద్రాచలం ప్రధాన ఆలయాల అభివృద్ధి, ఎకో టూరిజం కోసం సర్క్యూట్ ప్రణాళిక. సంబంధిత శాఖలు సమగ్ర రిపోర్ట్ మార్చి 31 నాటికి సిద్ధం చేయాలి. హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్ట్:ఫేజ్ ప్రాజెక్ట్ ఎల్ అండ్ టీ నుంచి స్వాధీనం చేసుకోవడం. ఫేజ్॥తి (4 కారిడార్లు), ఫేజ్॥తి (3 కారిడార్లు) కేంద్ర ఆమోదం కోసం పెండింగ్. భూసేకరణ వేగవంతం చేయడం; రూ.2,787 కోట్ల అంచనా వ్యయం ఆమోదం.

### విద్యాసంస్థల్లో కొత్త పోస్టులు:

నల్గొండ మహాత్మాగాంధీ లా కాలేజ్: 24 కొత్త పోస్టులు. ఫార్మసీ కాలేజ్: 28 కొత్త పోస్టులు. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ: రిజిస్ట్రార్ పోస్టు ఆమోదం.

### హైదరాబాద్ ఎకోటౌన్ అభివృద్ధి:

అబ్దుల్లాపూర్ మండలంలో 494 ఎకరాల భూమి టి జి ఐ ఐ సి కోసం కేటాయింపు.

### హైదరాబాద్ ట్రాఫిక్ సమస్య పరిష్కారం:

బంజారా హిల్స్ ఐసీసిసి నుంచి శిల్పా లే అవుట్ రోడ్డు వరకు 9 కిమీ కొత్త రోడ్డు నిర్మాణానికి ఆమోదం.

### ములుగు జిల్లా-లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్:

పొట్లాపూర్ ప్రాజెక్ట్ ద్వారా 5 గ్రామాలు, 30 చెర్వులు, 7,500 ఎకరాలకు నీరు అందించనుంది. రామప్ప చెర్వు నుంచి నీటిని లిఫ్ట్ చేస్తూ రూ.143 కోట్ల వ్యయం.





# మున్నేరు లింక్ కెనాల్ ప్రాజెక్టుతో జలదోపిడి

## పాలేరుకు సాగర్, సీతారామ ప్రాజెక్ట్ నుండి నీళ్లు వస్తున్నా...

## మున్నేరు నీరు మళ్లీస్తారా..!.. స్థానిక ఎమ్మెల్యే మౌనమేలా...!

## నీరు మీది...! మునక మాదా..! అంటూ రైతుల ఆందోళన...

**బయ్యారం, ప్రభాత వార్త, జనవరి 18** : బయ్యారం గార్ల మండలాల సరిహద్దులు ముల్కనూరు, కురవి మండలం గుండ్రాతిమడుగు పరివాహక అలిగేరు, పాఖాల వాగులు కలిసే ప్రాంతాన్ని మున్నేరు ప్రాంతంగా పిలుస్తారు. 1989 సంలో మర్రి చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రాజెక్టు సంబంధించిన సర్వే పూర్తి చేసినట్లు సమాచారం. మున్నేరు ప్రాజెక్టు నిర్మాణానికి గత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి మున్నేరు ప్రాజెక్టుకు 2009లో జీవో నెంబర్ 10 76 ద్వారా 131.67 కోట్లు నిధులు మంజూరు చేస్తూ జీఓ కాపి విడుదల చేసింది. రాజశేఖర్ రెడ్డి మరణంతో మున్నేరు ప్రాజెక్టు ఫైలు అడుగున పడటంతో అందరూ ఇప్పట్లో మున్నేరు ప్రాజెక్టు సాధ్యం కాదని భావించారు. ప్రాజెక్టు నిర్మాణం పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఈ మధ్యకాలంలో ముల్కనూరు ప్రాంతంలో మున్నేరు లింకు కెనాల్ ప్రాజెక్టు సుమారుగా 160 కోట్లను వెచ్చించి నిర్మాణం చేయదల్చడంతో గార్ల, బయ్యారం మండల రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మున్నేరు నదిపై ప్రాజెక్టు నిర్మాణం చేస్తే సుమారుగా 60 టీఎంసీల నీరు నిలువ చేసే సామర్థ్యం తో పాటు 450 హెక్టార్ల సారవంతమైన సాగు భూమి ముంపునకు గురవుతుందని, రైతులు జీవనాధారం కోల్పోయే అవకాశం ఉందని చర్చించుకుంటున్నారు. మున్నే రుపై ప్రాజెక్టు నిర్మాణం జరిగితే.. మండలంలోని బంజర తండాలో సామాన్య, పేద, మధ్యతరగతి, గిరిజనుల వ్యవసాయ సాగు రైతుల భూములు మునక ప్రాంతంలో ఉండే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు. 9.5 కిలోమీటర్ల మున్నేరు పాలేరు లింకు కెనాల్ నిర్మాణం వల్ల సుమారుగా సారవంతమైన గిరిజనుల భూములు కోల్పోవడమే కాకుండా సామాజిక పర్యావరణం ముప్పు పొంచి ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాంత ప్రజలకు సాగునీరు అందించకుండా ప్రకృతి పరంగా వచ్చే నీటిని దోపిడీ చేయాలని కొంతమంది ప్రభుత్వంలోని పెద్దలు కుట్రలు చేస్తున్నట్లు రైతులు చర్చించుకుంటున్నారు. ముగ్గురు మంత్రులతోనే ఇల్లందు నియోజకవర్గం లోని రెండు మండలాలు గార్ల, బయ్యారం ముంపు బారిన పడే అవకాశాలు ఉన్నట్లు, ప్రాజెక్టుల పేరుతో మునక మాకు నీరు మీకా అంటూ రైతుల ఆరోపిస్తున్నారు. సీతారామ ప్రాజెక్టు నుండి బయ్యారం పెద్ద చెరువుకు గార్ల పెద్ద చెరువుకు ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని అందించి ఇక్కడి రైతులకు ఖరీఫ్ రబీ పంటలు పండే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని వేడుకుంటున్నారు. ప్రాజెక్టు నిర్మాణం చేపట్టకుండా మున్నేరు నుండి లింకు కెనాల్ ను మళ్లించే జల దోపిడీ ప్రయత్నాలు మానుకోవాలని, దీనిపై స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య దీనిపై స్పందించి రైతులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే మౌనంగా ఉంటే రైతులకు భారీ నష్టం చేకూరి అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రెండు మండలాల రాజకీయ పక్ష నాయకులు రైతుల సహకారంతో ప్రాజెక్టు నిర్మాణం చేయకుండా పెద్ద ఎత్తున ఉద్యమానికి తెరలేపనున్నట్లు సమాచారం.

### ఈ ప్రాజెక్టు వల్ల మా పోలాలు మునుగుతాయి..



మా తాత ముత్తాతల నుండి ఈ ప్రాంతంలో భూమిని నమ్ముకొని జీవిస్తున్నాం. అలిగేరు పక్కనే ఉన్న వ్యవసాయ భూమి మున్నేరు లింకు కెనాల్ ప్రాజెక్టు ద్వారా మునిగిపోయే అవకాశం ఉంది. రెండు పంటలు పండే భూములు ఈ ప్రాజెక్టు వల్ల మా పోలాలు మునిగిపోయే అవకాశం ఉంది. దానిని వెంటనే విరమింప చేసుకోవాలి.

రైతు రేల ఆగిరెడ్డి. కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు.

### ఈ ప్రాజెక్టుతో మా భూములు కోల్పోతాం..



మట్టి పనిచేసి, కష్టపడి సంపాదించుకొన్న భూము లలో రెండు పంటలు పండిస్తూ జీవిస్తున్నా మని, బ్రతుకుదామంటే మున్నేరు ప్రాజెక్టుతో మాభూమి మునిగిపోయే అవకాశం ఉంది. ప్రాజెక్టు వల్ల భూములు కోల్పోయే రైతులను చంపి ప్రాజెక్టులు నిర్మించండని ఆవేదన వ్యక్తం చేశారు.

గుంజ వీరస్వామి. రైతు

# ఎస్పీగా శివం ఉపాధ్యాయ పదోన్నతి



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** తెలంగాణ డిజిపి శ్రీధర్ రెడ్డి ఐపీఎస్ చేతుల మీదుగా శివం ఉపాధ్యాయ కు అదనపు పోలీస్ నుండి ఎస్పీగా పదోన్నతి లభించిన సందర్భంగా ఘన పిప్పింగ్ కార్యక్రమం నిర్వహించబడింది. డిజిపి శ్రీధర్ రెడ్డి శివం ఉపాధ్యాయ ఐపీఎస్ ను అభినందిస్తూ, ఆయన సేవా భావం, క్రమశిక్షణ, వృత్తిపరమైన నిబంధనలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. తన కొత్త బాధ్యతల్లో ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందిస్తూ, రాష్ట్ర పోలీస్ విభాగ ప్రతిష్ఠను పెంపొందించడంలో అదే అంకితభావంతో పనిచేయాలని సూచించారు. శివం ఉపాధ్యాయ ఐపీఎస్ ఈ పదోన్నతిని గౌరవంగా స్వీకరించి, ప్రతిష్ఠ పెంచే విధుల్లో సేవ చేయనున్నట్లు తెలిపారు.

# మేడారం సమ్మక్క సారలమ్మ జాతర పై డీజీపీ భద్రతా సమీక్ష.

## భక్తుల సురక్షిత దర్శనానికి పకడ్బందీ ఏర్పాట్లు



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** మేడారం సమ్మక్క–సారలమ్మ మహాజాతర కోసం చేపట్టిన భద్రతా ఏర్పాట్లను తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఐపీఎస్ సమీక్షించారు. మేడారం పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించి రియల్‌టైమ్ మ్యాప్స్, సీసీటీవీ, డ్రోన్ పర్యవేక్షణ ద్వారా పరిస్థితులను పరిశీలించారు. ములుగు ఎస్పీ కేకాన్ సుధీర్ రామనాథ్ ఐపీఎస్ భద్రతా ప్రణాళికలు, ట్రాఫిక్ డైవర్షన్, అత్యవసర చర్యలు వివరించారు. డీజీపీ అధికారులు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, భక్తులకు సురక్షిత, సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. సమీక్షలో ఐజీ మల్టీ జోన్–1 చంద్రశేఖర్ రెడ్డి, అంబర్‌కిషోర్ ఝూ, వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్, కరీంనగర్ సీపీ గౌస్ ఆలమ్, మహబూబాబాద్ ఎస్పీ శబరీష్, భూపాలపల్లి ఎస్పీ సిరిసెట్టి సంకీర్త్, డీసీపీ అంకిత్, శివం ఉపాధ్యాయ ఐపీఎస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# కోదాడలో టూరిస్టు పాలన... షాడోల పెత్తనం..

## టిఆర్ఎస్ చేసిన అభివృద్ధి పనులకు మీరు ప్రారంభోత్సవాలు.. కోదాడలో అవినీతి అభివృద్ధి పై బహిరంగ చర్చకు సిద్ధం



**కోదాడ, జూన్ 18, ప్రభాతవార్త:**

గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆచరణకు అమలు కాని వాగ్దానాలను చేయడంతో పాటు కోదాడ నియోజకవర్గం ప్రజలంతా తమ కుటుంబ సభ్యులు లేనని నమ్మబలికి గెలిచిన ఎమ్మెల్యే తమ సమస్యలు చెప్పుకుందామంటే నెలకు మూడు సార్లైనా దర్శనం ఇవ్వడం లేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఆదివారం పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కోదాడ పట్టణంతోపాటు మండలానికి ఒక షాడో ఎమ్మెల్యే తయారై ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారని, అధికారులతో కుమ్మక్కై అవినీతికి పాల్పడుతున్నారని విమర్శించారు. పోలీసుల చిత్రహింసలతోనే దళిత బిడ్డ రాజేష్ దుర్మరణం పాలయ్యారని, ఇప్పటివరకు అసలు దోషి సురేష్ రెడ్డిని సస్పెండ్ చేయలేదని, ఆయనను కాపాడుతుంది ఎమ్మెల్యే పద్మావతి, మంత్రి ఉత్తం అని స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్లో సీసీ ఫుటేజీలను బహిరంగపరచాలని, రాజేష్ మృతికి చిత్రహింసలే కారణమని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధారాలు బహిర్గతం చేసినప్పటికీ ఎస్సై ని సస్పెండ్ చేయకపోవడం శోచనీయమన్నారు. దోషులకు శిక్ష పడేంత వరకు దళిత ఉద్యమాలకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోరాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. నాడు ఎమ్మెల్యేగా నియోజకవర్గం లో తాను శంకుస్థాపనలు చేసి పూర్తిచేసిన అభివృద్ధి పనులకు మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి దంపతులు ప్రారంభోత్సవాలు చేస్తున్నారు తప్పితే రెండు సంవత్సరాల కాలంలో జరిగిన అభివృద్ధి జరిగింది ఏమీ లేదని ఉదాహరణలతో వివరించారు. నియోజకవర్గంలోని బేతవోలు నారాయణ గూడెం. తదితర గ్రామాల్లో పోలీసులు అక్రమంగా తమ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించడంతోపాటు దాడులు నిర్వహించారని, దాడులు, ఉద్యమాలు తమకు కొత్తవి కావని విద్యార్థి దశ నుంచే ఉద్యమాల నుంచి ఎదిగానని, ఎన్నో అవమానాలు ఎదుర్కొని ఈ స్థాయికి వచ్చానని, తమ పార్టీ కార్యకర్తలను ఎలా కాపాడుకోవాలో తనకు తెలుసునని, ఇక సహించేది లేదని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా చెబుతున్నానని పోలీసులు అధికార పార్టీకి తాబేదారులుగా మారితే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. కోదాడ పట్టణ స్టేషన్ అధికార పార్టీకి కార్యాలయంగా మారిందని, అకారణంగా ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇసుక, మట్టి మాఫియాలకు అండగా ఉంటూ దండుకుంటున్న ముడుపులు ఎవరికోసమని అసహనం వ్యక్తం చేశారు. పద్ధతి మార్చుకోకపోతే ప్రత్యక్ష ఉద్యమ నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. కోదాడ మున్సిపాలిటీ అవినీతి కంపులో కొట్టుమిట్టాడుతుందని , పాలన గాడి తప్పిందన్నారు. తీర్మానాలు లేకుండా కోటి రూపాయల అవినీతి జరిగినప్పటికీ, ఇప్పటివరకు ప్రభుత్వం చర్యలు తీసుకోలేదన్నారు. మున్సిపాలిటీ కొత్త భవనానికి మార్చేందుకు రవాణాకు 25 లక్షలు బిల్లు వేసి అవినీతి చేసినప్పటికీ పట్టించుకున్న దిక్కు లేదన్నారు. ఇక టెండర్లు లేకుండా అవినీతికి పాల్పడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు. ఆర్డిఓ చొరవ తీసుకొని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను తక్షణమే లబ్ధిదారులకు అందజేయాలన్నారు. గ్రీన్ ట్రిబ్యునల్ నోటీసులతో కోదాడ పట్టణంలో నిరుపేదలు భయభ్రాంతులకు గురవుతుంటే తాము ఓదార్చి భరోసా ఇచ్చామని, తాము వెళ్లేదాకా ఎమ్మెల్యేకి ఈ విషయం తెలియకపోవడం దురదృష్టకరమన్నారు. పైగా టిఆర్ఎస్ పై విమర్శలు చేయటం ఆమె అవగాహన రాహిత్యానికి నిదర్శనమ న్నారు. కోదాడ పట్టణంతోపాటు నియోజకవర్గంలో జరిగిన అవినీతి, అభివృద్ధిపై తాము బహిరంగ చర్చకు సిద్ధమని, అనామకులతో మాత్రం కాదన్నారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ నాయకులు ఎస్కే నయీమ్, జానకి రామాచారి, దేవ బత్తిని సురేష్, తొగరు రమేష్, నర్సి రెడ్డి, ఉపేందర్, శివాజీ, భాగ్యమ్మ నాయకులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### చికిత్స పొందుతూ గీత కార్మికుడు మృతి

**బయ్యారం,ప్రభాత వార్త,**



జనవరి 18.గత నెల తాటిచెట్టు పై నుండి జారిపడి గీత కార్మికునికి తీవ్ర గాయాలైన సంఘటన బయ్యారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితె స్థానిక కాకతీయ నగర్ కు చెందిన ఆకుల కనకయ్య కుప్పాల బండ సమీపంలో తాడిచెట్టు ఎక్కి కల్లు గీసే క్రమంలో గత డిసెంబర్ 31 న ప్రమాదవశత్తు క్రింద పడి తీవ్ర గాయాలు కావడంతో, గత 18 రోజులుగా ఖమ్మంలో ఓ ప్రయివేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతు ఆదివారం మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.మృతునికి భార్య,ఇద్దరు కుమారులు ఉన్నట్లు స్థానికులు తెలిపారు.

### పక్షం రోజుల వ్యవదిలోనే తల్లి కొడుకు మృతి

**చెన్నారావుపేట, జనవరి 18, ప్రభాతవార్త**





పక్షం రోజుల వ్యవధిలోనే తల్లి కొడు కులు మృతి చెందిన విశాద ^కర సంఘ టన మండ లంలోని పాప య్యపేట గ్రామంలో ఆదివారం నెలకొంది. స్థానికుల కథనం మేరకు గ్రామానికి చెందిన మేడి సుగుణ అనారోగ్యంతో పదిహేను రోజుల క్రితం మృతిచెం దింది. వీరికి తిరుపతి గౌడ్, మరో కుమారుడు శ్రీధర్‌గౌడ్‌లు ఉన్నారు. కాగా తల్లి మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న చిన్నకుమారుడు ఇంటికి వచ్చే క్రమంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. దీంతో తీవ్రంగా గాయపడి రెండు చేతులు విరిగిపోయాయన్నారు. పెద్దకుమారుడు తిరుపతిగౌడ్‌కు క్యాన్సర్ భారిన పడ్డాడన్నారు. చికిత్స పొందినప్పటికి ఎలాంటి ఫలితం లేదన్నారు. దీంతో ఆరోగ్యం విషమించి మృతిచెందాడన్నారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

### కడు పేదరికం... తీవ్ర విషాదం...

కాగా పక్షం రోజుల వ్యవధిలోనే తల్లి కుమారులు మృతిచెందడంతో కుటుంబంలో తీవ్ర విషాదచాయలు అలుముకున్నాయి. కడు పేదరికంలో ఉన్న ఆకుటుంబంలో అందరు ఇలా అనారోగ్యానికి గురికావడంతో ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్నారు. కనీసం దహనసంస్కారాలు సైతం నిర్వహించేందుకు నానా అవస్థలు పడుతున్నారని స్థానికులు తెలిపారు. వీరియొక్క దీనస్థితికి స్పందించి దాతలు ముందుకు రావాలని బంధువులు వేడుకుంటున్నారు. 9908638919కు ఆర్థిక చేయూత ఇవ్వాలన్నారు.

### రోడ్డునప్రమాదంలో వ్యక్తి కి తీవ్ర గాయాలు.

**మహబూబాబాద్ ప్రతినిధి. ప్రభాత వార్త,జనవరి.**

మహబూబాద్ జిల్లా కురవి మండలంలోని బంచరాయి తండా గ్రామ సరిహద్దులు ఇల్లందు మహబూబాబాద్ ప్రధాన రహదారిపై మహబూబాబాద్ నుండి వస్తున్న ఇసుక లారీ పెద్ద తండా నుండి బైక్ పై వెళుతున్న బైక్ ను ఢీ కొట్టి బయ్యారం నుండి ధాన్యం లారీ మహబూబాబాద్ కు వెళుతున్న క్రమంలో లారీ కిందపడి బైక్ నడుపుతున్న వ్యక్తి గుగులోతు రాజశేఖర్ 24 సంవత్సరాలు తీవ్ర గాయాలతో రోడ్డుపై ఉండగా స్థానికుల సహాయంతో అంబులెన్స్ లో మహ బూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు. తీవ్ర గాయాల పాలైన వ్యక్తి పెద్దతండ గ్రామానికి చెందిన వ్యక్తిగా అతడు గ్రూపు పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నట్లు సమాచారం.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## నేటి నుండి ప్రధానమంత్రి సంసద్ క్రీడోత్సవాలు

**రాజాపేట, జనవరి 18 ప్రభాతవా**

ప్రధానమంత్రి సంసద్ క్రీడ మహోత్సవంలో భాగంగా నేటి నుండి రాజాపేట గురుకుల పాఠశాలలో జరగబోయే వాలీబాల్ ఆలేరు అసెంబ్లీ స్థాయి పోటీలకు పి.డి వెంకటేశ్వర్లు సమక్షంలో ఆదివారం జరిగింది. ఆలేరు నియోజవర్గం సంబంధించి అన్ని మండలాల వాలీబాల్ టీమ్స్ యొక్క డ్రా తీసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాజపేట సర్పంచ్ కోయ మధు పాల్గొని డ్రా తీసారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ బూర్గు శేఖర్ రెడ్డి, గాండ్ల నర్సింగరావు, కుమ్మరి లక్ష్మణ్, సాధన బోయిన శంకర్, పుల్లెం గారి శ్రీకాంత్, మెండు భగవాన్ రెడ్డి, చాపురం శ్రీశైలం,కోనేటి శ్రీరాంతదితరులు పాల్గొన్నారు.



## మద్యానికి, గంజాయికి యువత దూరంగా ఉండాలి

**మేడిపల్లి, ప్రభాతవార్త :**

మండలంలోని కట్లకుంటలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఆదర్శ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో కట్లకుంట సీజన్ 4 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసి కిసానమోర్చా నాయకులు ఎస్ఎన్ రెడ్డి మాట్లాడుతూ యువత మద్యానికి, గంజాయికి దూరంగా ఉండాలన్నారు. యువత క్రిడల్లో రాణించి, ఉద్యోగ అవకాశాలను అందిపుచుకోవాలన్నారు. టోర్నమెంట్ విజేత హరీశ్ టిమ్, రన్నర్ పవన్ టిమ్ లకు బహుమతులతో పాటు నగతు ను అందించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు జీఎస్. రెడ్డి, ఎలిగేటి అంజయ్య, కట్కం రవి, కాటిపెల్లి రమేష్ రెడ్డి, పసుల రాజేష్, కట్లకుంట యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..



## భక్తి, సేవ సమర్పణకు ప్రతీకగా అన్నపూర్ణ అమావాస్య

### అన్నప్రసాద వితరణ సేవ

**కోరుట్ల, ప్రభాతవార్త :**

సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో అన్న పూర్ణ అమావాస్య అన్నప్రసాద సేవ కార్యక్ర మం కోరుట్ల పట్టణంలోని ప్రధాన రహదారి సమీపంలో గల శ్రీ హనుమాన్ దేవాలయం ప్రాంగ ణంలో ఆదివారం భక్తుల ఆశీస్సులతో, దాతల సహకారంతో అత్యంత ఘనంగా, విజయ వంతంగా నిర్వహించబడింది. సుమారు 1200 మందికి పైగా భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అన్నదానం యొక్క మహత్తును చాటెలా ఈ సేవా కార్యక్రమం ప్రశాంతమైన వాతావర ణంలో భక్తి, శ్రద్ధలతో నిర్వహిం చబ డింది. కార్యక్రమానికి ముందు స్థానిక శ్రీ హనుమాన్ దేవాలయంలో దేవాలయ అర్చకులు ఉద్దండి శ్యాంసుందర్ వైదిక నిర్వహ ణలో గోపూజ, అన్నపూర్ణ మాత పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ జరిగింది. సనాతన ధర్మ ప్రచార సమితి ప్రతినిధులు మాట్లాడుతూ అన్నదానంఅన్నింటి లోకెల్లా ఉత్తమ దానం అని, ఈ సేవా కార్యక్రమాన్ని భవిష్యత్తులో కూడా నిరంతరంగా ప్రతి అమావాస్య రోజున పట్టణంలోని ఏదో ఒక ప్రదేశంలో కొనసాగిస్తామని తెలిపారు.

# విరసం 30వ మహాసభలను విజయవంతం చేయండి

-విరసం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య

-కాటారంలో విరసం మహాసభల గోడప్రతుల ఆవిష్కరణ

**కాటారం, జనవరి 18, ప్రభాతవార్త** నక్సల్బరీ వసంత మేఘ గర్జనలో పుట్టిన విప్లవ రచయితల సంఘం జనవరి 24, 25 తేదీల్లో హైదరాబాద్‌లో విరసం 30వ మహాసభలు నిర్వహిస్తుందని విప్లవ రచయితల సంఘం కరీంనగర్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య తెలిపారు. ఆదివారం కాటారం కేంద్రం లో ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో విరసం సభల కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు..విరసం భావజాల సాంస్కృతిక రంగాల్లో వర్గ పోరాట రాజకీయాలను కొనసాగిస్తుందని చెప్పారు. తన సృజనాత్మక విషయాల రచన విశ్లేషణతో పోరాటాలని ముందుకు తీసుకు వెళుతుందని పేర్కొన్నారు. 55 ఏళ్ల విప్లవోద్యమ దశలన్నింటిలోంచి అన్ని సామాజిక జీవన సంక్షోభ సందర్భాల్లో నుంచి వర్గ పోరాటాన్ని అర్థం చేసుకొని ప్రజలకు వివరిస్తుందని చెప్పారు. ఇప్పుడు విప్లవ ఉద్యమ సంక్షోభం సందర్భంగా హిందుత్వ కార్పొరేట్ ఫాసిజం ఈ దేశ ప్రజల మీద మంద్రస్థాయి యుద్ధాన్ని చేస్తోందని విమర్శించారు. ప్రస్తుత సంక్షోభాన్ని అర్థం చేసుకోగల సైతాంతిక చర్చా పద్ధతిని చర్చించాలన్నారు. సాహిత్యం, కళలు భావజాలం, సంస్కృతి రంగాల్లో ప్రతీప శక్తులను ఎదుర్కొని సరికొత్త వ్యూహాత్మకతను సన్నద్ధం చేయడానికి విస్తృత మేథో చర్చలు జరగాలని తెలిపారు. తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ మాట్లాడుతూ..మారుతున్న పరిస్థితుల్లో విప్లవానికి విప్లవోద్యమ ఫలితాలకు



రాజ్యం నుంచి వ్యవస్థ నుంచి ఎదురవుతున్న సవాళ్లను భావజాల సాంస్కృతిక రంగాల్లో ఎదుర్కోవాల్సి ఉందని పేర్కొన్నారు. ఈ లక్ష్యంతోనే విరసం తన 30వ మహాసభలు నిర్వహిస్తుందని వివరించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, మేధావులు పెద్ద ఎత్తున సభల్లో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అసంఘటిత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి అయితే బాబు, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాసి పార్వతి, తుడుందెబ్బ జిల్లా నాయకుడు గుంటి బాపు, ముదిరాజ్ మహాసభ జిల్లా నాయకులు అక్కినేని సమ్మయ్య ముదిరాజ్, యాదవ మహాసభ జిల్లా నాయకుడు పంచిక మల్లేష్ యాదవ్, ఆదివాసి మహిళా నాయకురాలు గడ్డం సమ్మక్క, తదితరులు పాల్గొన్నారు.




## చేపల పెంపకంతో గ్రామ ఆదాయం పెంచడమే ధ్యేయం..

-ఎడపల్లి సర్పంచ్ మోతే నీలరాణి-సాంభయ్య

-ఎడపల్లిలో ఉపాధి హామీ పనులు ప్రారంభం..

-గ్రామస్తులకు 'చేప బుడ్డిం పండు' తయారీలో పని కల్పన



**మహదేవపూర్, జనవరి 18, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని ఎడపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పనులు ప్రారంభమయ్యాయి. అన్ని గ్రామాలలో కార్మికులకు ఉపాధి కల్పించేందుకు భాగంగా ఊర చెరువు వద్ద 'ఫిష్ బుడ్డిం పండు తయారీ పని' ఆదివారం వర్క్ డిమాండ్ ప్రారంభమైందన్నారు. ఈ కార్యక్రమంలో జేఈ శ్రీను, టెక్నికల్ అసిస్టెంట్ కిరణ్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజశేఖర్ ప్రత్యక్షంగా సందర్శించి పనుల ప్రణాళిక, లేఅవుట్, కార్మికుల నిమగ్నతపై సూచనలు అందించారు. గ్రామంలో ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రతి కుటుంబానికి పని దొరికేలా జాగ్రత్తలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎడపల్లి గ్రామ సర్పంచ్ మోతే నీలరాణి-సాంబయ్య, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ కార్మికులు హాజరయ్యారు. సర్పంచ్ మాట్లాడుతూ..మన చెరువుల్లో చేప పెంపకం పెరిగితే గ్రామ ఆదాయం కూడా పెరుగుతుందని అన్నారు. ఉపాధి హామీ ద్వారా "ఒకేసారి గ్రామాభివృద్ధి, శ్రమజీవులకు ఉపాధి కల్పించడమే లక్ష్యం" అని పేర్కొన్నారు.

## గ్రామ అభివృద్ధిలో యువత పాత్ర కీలకం

-కొత్తపల్లి సర్పంచ్ కన్నీరు అరుణ-స్వామి

-కొత్తపల్లి యువతకు వాలీబాల్ కిట్ పంపిణీ



**కాటారం, జనవరి 18, ప్రభాతవార్త** నేటి సమాజంలో యువత అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని, చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమని కొత్తపల్లి సర్పంచ్ కన్నీరు అరుణ-స్వామి అన్నారు. ఆదివారం గ్రామ పాలక వర్గం ఆధ్వర్యంలో స్థానిక యువతను ప్రోత్సహిస్తూ వారికి ఉచితంగా 'వాలీబాల్' కిట్‌ను అందజేశారు. ఈసందర్భంగా సర్పంచ్ కన్నీరు అరుణ-స్వామి మాట్లాడుతూ..యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, శారీరక ధృడత్వం కోసం క్రీడల వైపు మొగ్గు చూపాలని పిలుపునిచ్చారు. గ్రామంలో క్రీడాకారులకు అవసరమైన అన్ని వసతులను కల్పించేందుకు తమ పాలకవర్గం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఉప సర్పంచ్ చిలుముల అశోక్ మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకుకే ఇటువంటి ప్రోత్సాహక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయి పోటీల్లో పాల్గొని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. తమను ప్రోత్సహిస్తూ వాలీబాల్ కిట్ అందజేసినందుకు గ్రామ పాలక వర్గానికి యువత ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పద్మనాయక వెలమ సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జీఎస్సార్

**కాటారం, జనవరి 18, ప్రభాతవార్త**

పద్మనాయక వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో-2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సంఘం నాయకులతో కలిసి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పద్మనాయక వెలమ సంఘం సామాజిక అభివృద్ధి కోసం, ముఖ్యంగా పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం చేస్తున్న కృషిని అభినందించారు. వెలమ బంధువులందరూ ఐక్యంగా ఉండి సమాజ శ్రేయస్సుకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. సంఘం చేపట్టే సేవా కార్యక్రమాలకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సూరినేని తిరుమల్ రావు, మొకిరాల తిరుపతి రావు, అధ్యక్షులు బెల్లంకొండ మనోహర్ రావు, ఉపాధ్యక్షులు అయిలినేని నవీన్ రావు, పుల్లూరి బాబురావు, ప్రధాన కార్యదర్శి జనగామ కరుణాకర్ రావు, కోశాధికారి బోంపెల్లి గోవర్ధన్ రావు, తాళ్లపల్లి సంపత్ రావు, చింతలపల్లి మలహల్ రావుతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## క్రికెట్ క్రీడాకారులకు టీ-షర్టుల పంపిణీ..

-నర్సింగాపూర్ సర్పంచ్ ఎన్నం సునీత-నరేష్

-రన్నరప్‌గా నిలిచిన నర్సింగాపూర్ జట్టు

-క్రీడాకారులను సన్మానించిన సర్పంచ్ సునీత-నరేష్



**మహాముత్తారం, జనవరి 18, ప్రభాతవార్త** గొల్లబుద్దారం గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో మహాముత్తారం మండలం నర్సింగపూర్ జట్టు అద్భుత ప్రదర్శన కనబరిచింది. టోర్నమెంట్‌లో నర్సింగపూర్ టీమ్ రెండవ బహుమతిని(రూ.60,116) కైవసం చేసుకుంది. ఈ విజయం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు నర్సింగపూర్ సర్పంచ్ ఎన్నం సునీత-నరేష్ క్రీడాకారులకు 20 టీ-షర్టులను అందజేశారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంత క్రీడాకారులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి, వారికి అండగా ఉండటానికి ఈ క్రీడా దుస్తులను పంపిణీ చేసినట్లు సర్పంచ్ తెలిపారు. క్రీడలు శారీరక ధృడత్వానికే కాకుండా, యువతలో క్రమశిక్షణను పెంపొందిస్తాయని, భవిష్యత్తులో నర్సింగపూర్ క్రీడాకారులు మరిన్ని విజయాలు సాధించాలని సర్పంచ్ ఆకాంక్షించారు. తమ ప్రతిభను గుర్తించి, ప్రోత్సాహకంగా టీ-షర్టులు అందజేసినందుకు నర్సింగపూర్ క్రికెట్ జట్టు సభ్యులు మంత్రి శ్రీధర్‌బాబుకి, సర్పంచ్ సునీత-నరేష్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆర్థిక సహాయం అందజేత

**చిట్యాల, జనవరి 18, ప్రభాతవార్త**



మున్సిపాలిటీలోని రెండవ వార్డుకు చెందిన కళ్లెం రామలింగయ్య అనారోగ్యంతో మృతి చెందారు. బీఆర్ఎస్ నాయకులు మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య 5000 రూపాయలు, మాజీ జడ్పీటీసీ చేపూరి రవీందర్ 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆగు అశోక్ యాదవ్, రావుల వెంకన్న, బొల్లగి సైదులు, ఎండి గౌస్, ఖమ్మంపాటి సతీష్, ఆగు తరుణ్ తదితరులున్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు గెలిపించాలి

**చిట్యాల, జనవరి 18, ప్రభాతవార్త**



రాబోయే మున్సిపల్ ఎన్నికలలో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ పార్టీ నాయకులు ఐదో వార్డులో ఇంటింటికి ప్రచారం చేపట్టారు. బి ఆర్ ఎస్, కాంగ్రెస్ పాలనలో ప్రజలు మోసపోతూనే ఉన్నారని, కేంద్రం మున్సిపాలిటీల అభివృద్ధికి నిధులు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం నిధులను దారిమళ్లిస్తుందని విమర్శించారు. ఈదుదుల మల్లేష్, గుండాల నరేష్ గౌడ్, మాస శ్రీనివాస్, కంబాలపల్లి సతీష్, పల్లె వెంకన్న గౌడ్, కూరెళ్ల శ్రీనివాస్, జయరపు రామకృష్ణ, నీలం మధు, నరేష్, పాల రవి వర్మ, బెల్లి నరేష్, కన్నబోయిన మురళి తదితరులు ఉన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



## -38 ఏళ్ల తర్వాత కలుకున్న విద్యార్థులు

నర్సంపేట, జనవరి 18, ప్రభాతవార్త

ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి చదువుచెట్టు క్రింద కలుసుకున్న చందంగా 38 యేండ్ల తర్వాత కలుసుకున్న అపూర్వ కలయిక ఆ పూర్వవిద్యార్థులలో ఎంతో ఆనందం కలిగించింది. నాడు విద్యార్థులుగా ఉండి. నేడు తండ్రులుగా, తాతలుగా అయిన తర్వాత కలుసుకొని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఒకరినొకరు ఎంతో ఆప్యాయంగా కలుసుకున్నారు. పట్టణంలోని శ్రీవివేకవర్ధిని పాఠశాలలో 1988-89వ సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆదివారం రోజు పాఖాలలో సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ నర్సంపేటలో కొయ్యడి రామకృష్ణయ్య స్థాపించిన పాఠశాల ఎంతో మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిందని, ఎంతో మంది వివిధ రంగాలలో ప్రయోజకులు అయ్యారని, రామకృష్ణయ్య సేవలు మరువలేనివని అన్నారు. ఈ సందర్భంగా చదువులు నేర్పిన గురువులు అయిన స్వర్గీయ రామకృష్ణయ్య సతీమణి సరళ, ఉపాధ్యాయులు మచ్చిక లక్ష్మినారాయణ, అంబటి సత్యనారాయణ రాజు, గండికోట బిక్షపతి, మెడతాటి వెంకటకృష్ణారావు, బూర్గు వెంకటేశ్వరప్రసాద్, గుల్లపెల్లి సురేందర్‌గౌడ్‌లకు పాదాభివందనలు చేసి శాలువాలు, మెమొంటోలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గీసుగొండ మాజీ ఎంపిపి బీమగాని సౌజన్యతో పాటు, రామకృష్ణయ్య కుమారుడు సనత్ పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులు గుండం కుమారస్వామి, గిరగాని శ్రీనివాస్, రడం శ్రీనివాస్, నల్లగొండ కోటి, గణపురం సురేష్, గోపు మహేందర్‌రెడ్డి, నాంపెల్లి శ్రీనివాస్, చీకటి రమేష్, మునిగాల రమేష్, కవిత, కళ్యాణి,ఝాన్సీ రాణి, వాణి, శారద తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి బియ్యం పంపిణీ



చెన్నారావుపేట, జనవరి 18, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలో మిత్రుని కుటుంబానికి తోటి మిత్రులు బియ్యం పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన మజ్జిగ ఉప్పలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది కాగా ఆమె కుమారుడు కుమారస్వామి తో పాటు చదువుకున్న తోటి మిత్రులు ఈ ఘటన పట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తమ వంతు సహాయంగా ఒక క్వింటా బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి శ్రీనివాస్, లక్క స్వామి, మండల మల్లయ్య, ఒంటరి రాములు తదితరులు ఉన్నారు.

## శిథిలావస్థలో దుగ్గొండి బస్టాండు -పట్టించుకోని అధికారులు -ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు



దుగ్గొండి, జనవరి18, ప్రభాతవార్త

మండల కేంద్రంలో దుగ్గొండి బస్టాండు శిథిలావస్థలో ఉంది. 34 గ్రామాలకు మండల కేంద్రం. గోపాలపురం, మల్లంపల్లి, ముద్దునూరు, మైసంపల్లి, స్వామిరావుపల్లి, గుడ్డేల్గులపల్లి, మర్రిపల్లి, బొబ్బిరోనిపల్లి, బండారుపల్లి, రేబల్లె గ్రామాల ప్రజలు వరంగల్‌కు వెళ్లాలంటే మండల కేంద్రానికి వచ్చి బస్సు ఎక్కి వెళ్లాలి. కాగా ఈ బస్టాండ్‌లో మూత్ర శాలలు లేవని ప్రయాణికులు కోరుతున్నారు. వర్షం కురిస్తే ఇదే బస్టాండులో నిలబడి తడిచి వెళ్లిపోవాలని ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు బస్టాండును మరమ్మత్తు చేయించి, మౌళిక వసతులు కల్పించాలని పలువురు కోరుతున్నారు.

# అరవిందు మృతి విద్యార్థి ఉద్యమానికి తీరనిలోటు

బచ్చన్నపేట, జనవరి 18 ప్రభాతవార్త :

ఎద్దు అరవిందు ఆకస్మికమృతి విద్యార్థి ఉద్యమానికి తీరనిలోటు అని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పొదల లవకుమార్, దాసగాని సుమ అన్నారు. ఆదివారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ మండలకమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ బచ్చన్నపేట మండలఅధ్యక్షుడు ఎద్దు అరవింద్ అకస్మాత్తుగా మరణించారు. ఈసందర్భంగా అరవిందు పార్థివదేహానికి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అలాగే సిపిఎం మండలకార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, ఎస్ఎఫ్ఐ మండలకార్యదర్శి దండుగుల మురళి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబానికి ప్రగాఢ సానుభూతి




తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎద్దు అరవింద్ బచ్చన్నపేట మండలంలో విద్యార్థులు ఎదుర్కొన్నటువంటి సమస్యలపై అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్మించారని విద్యార్థుల సమస్యలపై పెండింగ్ స్కాలర్‌షిప్లపై హాస్టల్లో వసతులపై పాఠ్యపుస్తకాల పంపిణీకై జూనియర్ కాలేజీ ఏర్పాటు కొరకై ఉద్యమాలు నిర్మించారన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లుతామని, అదే విధంగా విద్యార్థి ఉద్యమాలలో విద్యార్థులు యువకులు ముందుండాలన్నారు. వారి కుటుంబానికి సిపిఎం మండల కమిటీ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ మండల కమిటీ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సాత్విరెడ్డి, నస్రీన్, మండల కార్యదర్శి దండుగుల మురళికృష్ణ, నాయకులు సాగర్, ప్రదీప్, సాయి పాల్గొన్నారు.

## రిజర్వేషన్ల కేటాయింపులో బీసీలకి అన్యాయం

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 18 ప్రభాతవార్త :



మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలలో రిజర్వేషన్ల కేటాయింపులో మరొకసారి ప్రభుత్వం బీసీలకి అన్యాయం చేసిందని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు అభిప్రాయం వ్యక్తంచేశారు. 2020లో జరిగిన మునిసిపల్ ఎన్నికలలో బీసీలకి 34శాతం రిజర్వేషన్లు కల్పిస్తే ప్రస్తుతం నిర్వహించబోతున్న మున్సిపల్ ఎన్నికలలో 31.4 శాతం, మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో 30శాతం రిజర్వేషన్లు మాత్రమే కేటాయించటం వలన బీసీలకి అన్యాయం జరిగిందన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో బీసీలకి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండానే ఎన్నికలు జరిపిన ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికలలో కూడా ఆ హామీని నిలబెట్టుకోలేదని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ బిఆర్ఎస్, బిజెపిలు 42శాతం రిజర్వేషన్ల విషయంలో ఎన్నికలకి ముందే తమ వైఖరి ప్రకటించాలని డిమాండ్ చేశారు. పార్టీపరంగా 42శాతం రిజర్వేషన్లు అమలు చేసే పార్టీలు 1258 డివిజన్లు 49 మున్సిపాలిటీలు నాలుగు కార్పొరేషన్లు బీసీలకు రిజర్వ్ చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.

# విశ్రాంత గ్రామ రెవెన్యూ అధికారి విజయరామారావుకు ఘనసత్కారం

స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి 18 ప్రభాతవార్త

గ్రామ రెవెన్యూ వ్యవస్థ నిర్మాణంలో కీలకపాత్ర వహించిన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, విశ్రాంత గ్రామరెవెన్యూ అధికారి పెండ్యాల విజయ రామారావుని వారి నివాసంలో తెలంగాణ గ్రామ పాలన అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేందర్ రావు సమక్షంలో జిల్లా అధ్యక్షులు జగ్గం కృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి సంఘనిర్మాణం చరిత్ర భవిష్యత్తులో చేపట్టవలసిన చర్యల నిమిత్తం చర్చించి వారి



నుండి సూచనలు స్వీకరించి వారిని మర్యాదపూర్వకంగా సత్కరించారు. ఈ సందర్భంగా విజయ రామారావు మాట్లాడుతూ సుదీర్ఘమైన చరిత్ర కలిగిన గ్రామ రెవెన్యూ వ్యవస్థ ప్రభుత్వ పరిపాలనలో కీలకభూమిక పోషిస్తుందని అందువలన బాధ్యతలకు కట్టబడుతూ విధులపట్ల పునరంకితమై రావలసిన హక్కులకోసం నిరంతరం ప్రభుత్వాలతో స్నేహపూర్వక వైఖరిని కొనసాగిస్తూ హక్కులను సాధించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాన్సింగ్, సింగపురం సువార్త, మోటం కమలాకర్, జిల్లా బాధ్యులు ఎలిశాల రాము, యాదేష్ ౧ పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మి చెన్నకేశస్వామి హుండి లెక్కింపు

చెన్నారావుపేట, జనవరి 18, ప్రభాతవార్త

మండలంలోని లింగగిరి గ్రామంలో గల శ్రీలక్ష్మి చెన్నకేశస్వామి హుండి లెక్కింపు ఆదివారం చేపట్టారు. మూడు రోజుల పాటు జాతర వైభవంగా కొనసాగింది. గ్రామ సర్పంచ్ మెడబోయిన రజిత కుమారస్వామి ఆధ్వర్యంలో హుండి లెక్కింపు చేపట్టారు. మొత్తం హుండిలో 1,28,406 అలాగే వివిధ టెండర్ల ద్వారా 1,24,270 రూపాయలు వచ్చిన ట్లు సర్పంచ్ పేర్కొన్నారు. కాగా గత ఏడాది కంటే 46793 అదనంగా ఆదాయం వచ్చిందన్నారు. కాగా జాతర విజయవం తానికి సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సప్పిడి ప్రియాంక నరేష్, వార్డు సభ్యులు కాగిత హైమ శ్రీనివాస్, పెరుమాండ్ల సునిత సారంగం, తాడెం ప్రభాకర్, మల్లం సాగర్, కడగండ్ల ఎల్లమ్మ యాకాంతం, పులి కవిత రమేష్, మాదారపు నర్సింహులు, కర్కాల అఖిల్, మాదారపు మమత బిక్షపతి, గణేష్, భాస్కర్, రాజన్న శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మేడారం భక్తులకు సౌకర్యంగా రవాణా వ్యవస్థ

### పొన్నం ప్రభాకర్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** మేడారం సందర్శించే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా సౌకర్యవంతంగా రవాణా వ్యవస్థను పటిష్టం చేసినట్లు తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆదివారం మేడారంలో మీడియా సమావేశంలో మంత్రి ప్రభాకర్ మాట్లాడుతూ, ఉత్తర తెలంగాణ తోపాటు ఇతర రాష్ట్రాల ను కలుపుకొని నాలుగు వేలకు పైగా బస్ సర్వీసులను మేడారం భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గతంలో జరిగిన మేడారం జాతర వేరు ఇప్పుడు జరుగుతున్న జాతర వేరు ప్రజలే గుర్తించాలని అన్నారు. మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం కాబట్టి గతంలో ఎన్నడు లేని విధంగా ఈసారి జాతరను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృత నిశ్చయంతో మేడారంలోనే తిష్ట వేసి క్యాబినెట్ మీటింగ్ సమావేశం సైతం నిర్వహిస్తూ సర్వం సిద్ధంగా ఉంచామని అన్నారు. గత పాలక ప్రభుత్వాలు 100 కోట్లు ఖర్చు చేయడానికి వెనక ముందు చేసేవారని ఏకంగా కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు 250 కోట్లకు పైచిలుకు ఖర్చు చేసి



జాతరను చరిత్రలో నిలిచిపోయే విధంగా నిర్వహిస్తున్నామని గంటాపదంగా చెబుతున్నామని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా చరిత్రలో ఈసారి నిర్వహిస్తున్న జాతర ఒక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. జాతర సక్సెస్ కోసం ప్రభుత్వం సర్వశక్తులు ఒడ్డుతోందని, ప్రజల సహకారంతో నూటికి నూరు శాతం సక్సెస్ చేస్తామని అన్నారు.

# మేడారం సమ్మక్క సారలమ్మకు, నిజమైన భక్తురాలు మంత్రి సీతక్క

### పగలు రాత్రి సీతక్క పర్యవేక్షణ.
### సమయానికి పనులు పూర్తి..
### సీతక్క పేరు మేడారం చరిత్రలో నిలిచిపోతుంది.

**మంగపేట జనవరి18, ప్రభాతవార్త.** మేడారం జాతర లో అడుగు అడుగునా గిరిజన సంస్క ృతి సాంప్రదాయాలు ఉలిక్కిపడే విధంగా మేడారం జాతర పనులు జరుగుతున్నాయి. భారతదేశ చరిత్రలో మంత్రివర్గ క్యాబినెట్ మీటింగ్ మేడారంలో పెట్టడం శ్రీ.సమ్మక్క సారక్క వనదేవతల పట్ల సీతక్కకి సీఎం రేవంత్ రెడ్డికి మంత్రివర్గానికి ఉన్న భక్తికి చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. మేడారం జాతర పునర్నిర్మాణ ప్రారంభోత్సవానికి విచేయుచున్న సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయగలరని పిలుపునిచ్చారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి. చరిత్రలో మేడారానికి 251 కోట్ల నిధులు మంజూరు చేసి మేడారం జాతర రూపురేఖలు మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సీతక్క శ్రీమేడారం సమ్మక్క సారక్కలకు పగిడిద్దరాజుకు జంపన్నకు నాగులమ్మకు గోవిందరాజులకు, అందరి దేవతమూర్తులకు గద్దెలను నిర్మించి భక్తులకు దర్శన భాగ్యం కలిగించిన మంత్రి సీతక్క పేరు



చరిత్రలో నిలిచిపోతుంది. సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గానికి ఘనమైన స్వాగతం ములుగు నియోజకవర్గ ప్రజల ద్వారా కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలియజేస్తున్నాం శ్రీ సమ్మక్క సారక్కల వనదేవతల ఆశీస్సులు సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గానికి ఉంటాయని కోట్లాది భక్తులకు కనులవిందు చేయనున్న మేడారం జాతర. మేడారం జాతర మొక్కులు తీర్చడానికి, అభివృద్ధి పనులను చూడడానికి గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను చూడడానికి కోట్లాది మంది భక్తులు తరలి రావడం విశేషం మేడారం జాతర అభివృద్ధి మంత్రి సీతక్క కే సాధ్యం మేడారం జాతర అభివృద్ధికి రాత్రి పగలు కష్టపడుతున్న మంత్రి సీతక్కకి కలెక్టర్ కి ఎస్పీకి వివిధ శాఖల అధికారులకు వనదేవతల ఆశీస్సులు ఉంటాయి మీ కోరికలు నెరవేరుతాయన్నారు.

# జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు నల్గొండ జిల్లా క్రీడాకారులు

**చిట్యాల, జనవరి 18, ప్రభాతవార్త**




వికారాబాద్ జిల్లా తాండూరులో సెయింట్ మార్క్స్ పాఠశాలలో తెలంగాణ షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఐదవ జాతీయస్థాయి సౌత్ జోన్ షూటింగ్ బాల్ సెలక్షన్ లో నల్గొండ జిల్లా కు చెందిన నలుగురు క్రీడాకారులు జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారులలో సీనియర్ విభాగంలో మండలంలోని ఉరుమల గ్రామానికి చెందిన గంగపురం రాము, పట్టణానికి చెందిన ఎలుగు చంద్రశేఖర్, జూనియర్ విభాగంలో నార్కట్పల్లి కి చెందిన ఎస్.కె నాగూర్ వల్లి, సబ్ జూనియర్ విభాగంలో పట్టణానికి చెందిన గాదగగొని నాగరాజు షూటింగ్ బాల్ క్రీడలో ఉత్తమ ప్రతిభను కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారులు ఆంధ్రప్రదేశ్ లోని తిరుపతిలో ఫిబ్రవరి 7, 8, 9 తేదీలలో జరగబోయే జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలలో వీరు పాల్గొననున్నారు. ఎంపికైన క్రీడాకారులను తాండూర్ డిఎస్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు మంగళంపల్లి శ్రీనివాసులు, కార్యదర్శి ఐలయ్య, వికారాబాద్ షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు రాము, సెక్రటరీ ఎం రాములు పాల్గొన్నారు.

# డిండిని నాగర్ కర్నూల్ జిల్లాలో కలపాలి

### కార్యాచరణ పోరాటానికి సిద్ధం



**డిండి, జనవరి 18, ప్రభాతవార్త,** డిండి మండలాన్ని నాగర్ కర్నూలు జిల్లాలో కలపాలంటే పలువురు అభిప్రాయపడ్డారు. ఈమేరకు డిండి మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ నల్లగంతుల రవి అధ్యక్షతన జిల్లాల పునర్వ్యవస్థీకరణలో డిండి భవిష్యత్తు అనే అంశంపై స్థానిక ఈ.జే ఫంక్షన్ హాలులో ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో భాగంగా గ్రామపెద్దలు కులమతాలకు, పార్టీలకతీతంగా విచ్చేసి వారి వారి అభిప్రాయాలను తెలియజేశారు. అనంతరం గ్రామ ప్రజలు అందరూ కలిసి ఒక జే.ఏ.సి ని ఏర్పాటు చేసుకుని తద్వారా కార్యచరణ అనేది ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించారు. డిండి గ్రామానికి 100 కిలోమీటర్ల దూరం ఉన్న నల్గొండ జిల్లా నుండి దగ్గర్లో ఉండే నాగర్ కర్నూల్ జిల్లాలో విలీనం అయ్యేందుకు అందరం ఏకతాటిపై నిలవాలని నిర్ణయించుకున్నారు. దీనికోసం ఉద్యమం సైతం చేయడానికి గ్రామ ప్రజలు సిద్ధంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో డిండి సర్పంచ్ నల్లగంతుల రవి, ఉపసర్పంచ్ కౌసర్ రషీద్, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.




# ఎస్పీ గా శివం ఉపాధ్యాయ పదోన్నతి

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త.**



తెలంగాణ డిజిపి శ్రీధర్ రెడ్డి ఐపీఎస్ చేతుల మీదుగా శివం ఉపాధ్యాయ కు అదనపు పోలీస్ నుండి ఎస్పీగా పదోన్నతి లభించిన సందర్భంగా ఘన పిప్పింగ్ కార్యక్రమం నిర్వహించబడింది. డిజిపి శ్రీధర్ రెడ్డి శివం ఉపాధ్యాయ ఐపీఎస్ ను అభినందిస్తూ, ఆయన సేవా భావం, క్రమశిక్షణ, వృత్తి పరమైన నిబంధనలు ప్రశంస నీయమని పేర్కొన్నారు.తన కొత్త బాధ్యతల్లో ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందిస్తూ, రాష్ట్ర పోలీస్ విభాగ ప్రతిష్టను పెంపొందించడంలో అదే అంకితభావంతో పనిచేయాలని సూచించారు.శివం ఉపాధ్యాయ ఐపీఎస్ ఈ పదోన్నతిని గౌరవంగా స్వీకరించి, ప్రతిష్ట పెంచే విధుల్లో సేవ చేయనున్నట్లు తెలిపారు.

# ఈ మేడారం చరిత్రలో చారిత్రాత్మకం

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్రెడ్డి



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** ఈసారి జరుగుతున్న మేడారం జాతర చరిత్రలో చారిత్రాత్మకంగా విలువనున్నదని, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం హరిత హోటల్ వద్ద పాత్రికేయులతో రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, కాకతీయుల చరిత్ర ఘటి నుండి నేటి వరకు జరిగిన జాతర వేరు ఇప్పుడు జరుగుతున్న జాతర చరిత్రలో చారిత్రాత్మకంగా నిలుస్తుందని అన్నారు. ప్రపంచ చరిత్రలో ఈసారి జరుగుతున్న మేడారం జాతరకు ఒక ప్రత్యేకత సంతరించు కుందని అన్నారు. సుమారు 250 కోట్ల రూపాయలతో అత్యధికంగా మేడారం నూతన నిర్మాణంతో కలకలలాడుతోందని అన్నారు. గిరిజనుల సస్క ృతి సాంప్రదాయాలను కళ్లకు కట్టినట్టుగా కనిపించే శిలాఫలకాలతో ఈసారి జాతర ప్రత్యేకతను సంతరించుకుందని అన్నారు. తొలిసారి రాష్ట్ర క్యాబినెట్ మీటింగ్ మేడారంలో జరగడం కూడా చారిత్రాత్మకమైన విషయం అన్నారు. గత పాలకులు రాష్ట్రాన్ని డల్లాస్ సింగపూర్ తరహాలో అభివృద్ధి చేద్దామని అబద్ధాలతో కాలయాపన చేశారని స్వల్ప కాల వ్యవధిలో తాము వాస్తవాలను ప్రజల ముందు ఉంచుతున్నామని అన్నారు. మాటలు కాదు చేతలతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు.

# ఆశావాహుల్లో నిరాశ తెచ్చిన రిజర్వేషన్లు

**చిట్యాల, జనవరి 18, ప్రభాతవార్త**

మున్సిపల్ పీఠాన్ని అధిరోహించాలన్న ఆశావాహుల ఆశలపై రిజర్వేషన్లు నీళ్లు చల్లింది. రొటేషన్ పద్ధతిలో భాగంగా మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని ఈసారి జనరల్ మహిళకు కేటాయించారు. దీంతో చైర్మన్ పీఠాన్ని అధి రోహించాలనుకున్న ఆశావాహులు నిరశపడ్డారు. ఇప్పుడు తమ తమ అర్ధాంగులను పీఠంపై కూర్చో పెట్టాలన్న ఆలోచనలతో పావులు కదుపుతున్నారు. మున్సిపాలిటీలోని 12 వార్డులకు గాను ఆరు వార్డులను మహిళలకు రిజర్వేషన్ చేశారు. రెండవ వార్డ్ బీసీ మహిళ, మూడవ వార్డు ఎస్సీ మహిళ, 5, 7, 11 లతో పాటు 12 వ వార్డు లను జనరల్ మహిళ కు కేటా యించారు. ఈ ఆరు స్థానాలలో గెలిచిన అభ్యర్థులే మున్సిపల్ చైర్మన్ గా ఎన్నుకోబడతారు. కాంగ్రెస్ పార్టీలో చైర్మన్ పదవి కోసం నాయకులలో పోటీ తీవ్రంగా ఉన్నది. ఏం ఎల్ ఏ , అధిష్టానం ఆశీస్సులు తమకే ఉన్నాయని పలువురు నాయకులు చెప్పుకుంటున్నారు. కౌన్సిలర్లుగా వివిధ వార్డులో పోటీ చేయడానికి వార్డులలోని కాంగ్రెస్ , బి ఆర్ స్, బిజెపి ముఖ్య నాయకులు ఇప్పటికే వార్డులలో ప్రచారం చేసుకుంటున్నారు. తమకు మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరుతున్నారు. ఎవరికి వారే తమకే కౌన్సిలర్ గా అవకాశం ఇస్తారని ఆశగా ఎదురుచూస్తున్నారు. అందుకోసం తమ యొక్క సకల శక్తి యుక్తులను ధారపోస్తూ పార్టీ పెద్దలను ప్రసన్నం చేసుకోవడంలో తలమునకలై ఉన్నారు.

## బహిరంగ సభకు తరలిన సిపిఐ నాయకులు

**రామన్నపేట, జనవరి 18 ప్రభాతవార్త**

భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంతోత్సవాల ముగింపు సందర్భంగా ఖమ్మం జిల్లాలో నిర్వహించే బహిరంగ సభకు ఆదివారం సిపిఐ శ్రేణులు ఆ పార్టీ మండల కార్యదర్శి నరసింహ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ పోరాడే వానిదే ఎర్రజెండా అని, ప్రజా సమస్యలను తీర్చడంలో ముందుండే పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని తెలిపారు. సభకు బయలుదేరిన వారిలో పార్టీ జిల్లా నాయకులు ఎర్ర రమేష్ గౌడ్, మండల సహాయ కార్యదర్శి కళ్లెం రామచంద్రు, పట్టణ కార్యదర్శి మండల అధ్యక్షులు శివరాత్రి సమ్మయ్య, రైతు సంఘం అధ్యక్షులు ఊటుకూరు కృష్ణ ఏ నూతుల రమేష్, గంగాపురం యాదయ్య, గంగాపురం



వెంకటయ్య, వీరమల ముత్తయ్య ,సుదర్శన్, శంకర్, సదానందం, కాదయ్య, అంజయ్య, నరసింహ చారి, పెండేం రవి, అందే పాండు, కళ్లెం యాదగిరి, గొరిగె శంకరయ్య, ఎర్ర బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీకి భారీ ఏర్పాట్లు

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో (ప్రభాతవార్త)**

:రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా కోటి మంది మహిళలను ఆర్థికంగా స్వావలంబన సాధించేలా కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పట్టణ ప్రాంత మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసినట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్ రావు తెలిపారు.ఆదివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల కమిషనర్లు, మెప్మా సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 19 20 జనవరి 19,20 తేదీలలో అన్ని మున్సిపాలిటీలలో స్థానిక ఎమ్మెల్యేల చేతుల మీదుగా మహిళా సంఘాలకు చెక్కుల పంపిణీ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు.2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాలకు వడ్డీ లేని రుణాల కింద ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో 375 సంఘాలకు రూ. 78.87 లక్షలు, భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో 1,170 సంఘాలకు రూ.2.99 కోట్లు,చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో 591 సంఘాలకు రూ.1.28 కోట్లు,మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో 318 సంఘాలకు రూ.61.33 లక్షలు,పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో



528 సంఘాలకు రూ.1.11 కోట్లు,యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలో 344 సంఘాలకు రూ.98.23 లక్షలు,2025-26 ఆర్థిక సంవత్సరానికి బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి రుణాల కిందఆలేరు మున్సిపాలిటీ పరిధిలో 179 సంఘాలకు రూ.15.29 కోట్లుభువనగిరి మున్సిపాలిటీ పరిధిలో 334 సంఘాలకు రూ.43.81 కోట్లుచౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో 314 సంఘాలకు రూ.30.58 కోట్లుమోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో 106 సంఘాలకు రూ.10.48 కోట్లుపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో 206 సంఘాలకు రూ.17.93 కోట్లుయాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలో 87 సంఘాలకు రూ.12.73 కోట్ల చొప్పున మంజూరైనట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు రామలింగం, అంజన్ రెడ్డి, శ్రీనివాస్, సతీష్, వెంకట్రామ్ రెడ్డి, లింగస్వామి తదితరులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**బీబీనగర్, జనవరి 18 ప్రభాతవార్త:**

మండల వ్యాప్తంగా దివంగత మాజీ ముఖ్యమంత్రి నంద మూరి తారక రామారావు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు కొండమడుగు గ్రామంలో ఆయన విగ్రహానికి పూలమానులు వేసి నివాళులు అర్పించారు. బీబీనగర్, జియా పల్లి గ్రామాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పార్టీ కార్యదర్శి మన్నే సంజీవరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ కారణజన్ముడు అని పేదల పెన్నిధి అని కొనియాడారు. తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ఆకాశమంత ఎత్తులో నిలబెట్టారని, తరతరాల చరిత్రను ఎన్టీఆర్ తిరగరాశారని అన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ కార్యదర్శి సురకంటి జంగారెడ్డి, మండల నాయకులు భాస్కర్ రెడ్డి, రామస్వామి, మోటి వీరేష్, రాజేశ్వర్, బాలు, సహదేవ, నరసింహ్మ తదితరులు పాల్గొన్నారు

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన శ్యామ్ గౌడ్

**బీబీనగర్, జనవరి 18 ప్రభాతవార్త:**



మండలంలోని లక్ష్మీదేవిగూడెం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి క్రీడాపోటీలు ప్రజలలో స్నేహపూర్వక వాతావరణం పెంపొందిస్తుంది అని అన్నారు. యువత క్రీడలపై మక్కువ పెంపొందించుకొని క్రీడానైపుణ్యం సాదించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ధర్మ బస్వా రెడ్డి, నాయకులు కొమ్మిడి ఇంద్రా రెడ్డి, లక్ష్మీదేవిగూడెం సర్పంచ్ కొక్కలగొండ భాను సుధాకర్, ఉపసర్పంచ్ జిల్లాల మహిపాల్ రెడ్డి, పల్ల భాస్కర్ రెడ్డి నోముల ప్రభాకర్ రెడ్డి, నోముల మధుసూదన్ రెడ్డి, నోముల సుధాకర్ రెడ్డి, నోముల ఎల్లా రెడ్డి, గూడూరు బాల్ రెడ్డి, గ్రామ పంచాయతీ వార్డ్ సభ్యులు దొడ్డి మహేష్, నర్సింహా యాదవ్ , మీరాల తెజేందర్, జిల్కపల్లి రవీందర్, నిర్వాహకులు నోముల ప్రసాద్ రెడ్డి, గుర్రం నవీన్ రెడ్డి, పల్ల ప్రభాకర్ రెడ్డి, జిల్కపల్లి ప్రశాంత్ గ్రామ యువత పాల్గొన్నారు.

## చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి

**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్**

**బీబీనగర్, జనవరి 18 ప్రభాతవార్త:**

మండలంలోని రాఘవాపూర్ ప్రీమియర్ లీగ్6 క్రికెట్ టోర్నమెంట్ ను జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్ సర్పంచ్ సిద్దగోని శ్రీకాంత్ గౌడ్ ఉపసర్పంచ్ సిలివేరు కవిత మహేష్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్యామ్ గౌడ్ మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. గ్రామాలలో యువత అందరు కుల మతాలకు అతీతంగా వయస్సుతో సంబంధం లేకుండా కలిసి కట్టుగా క్రీడా పోటీలు నిర్వహించడం వలన వారిలో స్నేహపూర్వక వాతావరణం ఏర్పాటు అవుతుంది అని అన్నారు. యువత ఇలాంటి క్రీడల్లో పాల్గొనడం వలన గ్రామ స్థాయి నుండి క్రీడలల్లో రాణించి మంచి భవిష్యత్తు పొందుతారని చెప్పారు. యువతకు క్రీడలల్లో రానిస్తే ఉద్యోగావకాశాలు దొరుకుతాయి అని అన్నారు. క్రీడల వలన మంచి ఆరోగ్యం, మంచి శారీరక ధ్రుడుత్వం వస్తుంది అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామపంచాయతీ వార్డ్ సభ్యులు దొంతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, తొర్పునూరి రవి గౌడ్, న్యాలపట్ల అజయ్ గౌడ్, బుయ్య పాండు గౌడ్ , జక్కి నగేష్ , రక్తని పూర్ణిమ కుమార్, గ్రామ పెద్దలు, నిర్వాహకులు యువత పాల్గొన్నారు.



## బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్

**రామన్నపేట, జనవరి 18 ప్రభాతవార్త**



విశ్వవిఖ్యాత నటసార్వభౌముడైన ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని టిడిపి మండల నాయకులు ఫజల్ ,బత్తుల సత్తయ్య తెలిపారు. ఆదివారం స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి వేడుకలను పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ఏరియా ఆసుపత్రిలో ఉన్న స్థానిక ఏరియా ఆసుపత్రిలో ఉన్న రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే పేదలకు స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు లభించాయని, ఎస్సీ, ఎస్టీ ,బీసీ మైనార్టీ, వెనుకబడిన వర్గాల వారికి రాజకీయాలలో అవకాశాలు కల్పించిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోచబోయిన మల్లేశం, ఉప్పల ప్రభాకర్ ,ఉప్పల సత్యనారాయణ ,గజ్జి వీరయ్య, కట్ట మహేందర్ రెడ్డి, ఎండి సుయాన్ ,లింగస్వామి తదితరులు పాల్గొన్నారు

## పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసిన వారు ఖర్చులు వివరాలు ఇవ్వాలి

**బీబీనగర్, జనవరి 18 ప్రభాతవార్త**

:గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసిన అందరూ ఏకగ్రీవంగా ఎన్నికైనవారు, గెలిచినవారు, ఒడినవారు అందరూ 22 జనవరి 2026 వరకు ఎన్నికల ఖర్చుల వివరాలు సంబంధించిన నమూనాలో కొత్తగా ఓపెన్ చేసిన అకౌంటు స్టేట్మెంట్ తో పాటు బిల్లులు మండల పరిషత్ కార్యాలయంలో కానీ మీ పంచాయతీ కార్యదర్శి కానీ చేయాలని ఎంపీడీవో వై. శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గడువు లోపు ఇవ్వకపోతే గెలిచినవారిని రాష్ట్ర ఎన్నికల సంఘం వారు అనర్హులను చేసి పదవులను రద్దు చేస్తుంది, అలాగే ఒడినవారిని 3 సంవత్సరాల పైబడి ఎలాంటి ఎన్నికల్లో పాల్గొనకుండా ఉత్తర్వులు ఇస్తుందని తెలిపారు. జనవరి 22 తేదీ వరకు అందరూ ఎన్నికల ఖర్చుల వివరాలు ఇంకా ఇవ్వని వారు ఇవ్వాలి అని కోరారు.

## సర్పంచును సన్మానించిన ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు

**రామన్నపేట, జనవరి 18 ప్రభాతవార్త**



మండలంలోని నీర్నంల సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ ఆవుల శ్రీశైలం యాదవ్ ను ఆదివారం గ్రామానికి చెందిన ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గంగుల సోమేశ్వర్ రెడ్డి, నోముల యాదగిరి లు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం తమ సహాయ సహకారాలు నిరంతరం ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుర్వి శ్రీనివాస్ తిరుగుడు మల్లికార్జున్ నోముల నరసింహ, గంగుల రామ్ రెడ్డి, నాగాటి సోములు ,నాగటి స్వామి, నోముల రాజశేఖర్, ముత్యాల మధు, ముత్యాల నవ్య, తదితరులు పాల్గొన్నారు.




## ముగిసిన వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు

### అగ్ని గుండంలో అపశృతి పారిశుద్ధ కార్మికులకు సన్మానించిన ఆలయ ఈవో

భీమదేవరపల్లి: జనవరి 18 (ప్రభాతవార్త



)ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన శ్రీ కొత్తకొండ వీరభద్రస్వామి జాతర బ్రహ్మోత్స వాలు జనవరి 10 న కళ్యాణంతో మొదలుకొని జనవరి 18న అగ్నిగుండాలతో ముగిసాయి . ఆదివారం రోజున తెల్లవారుజామున నాలుగు గంటలకి అగ్నిగుండాలు ప్రారంభమయ్యాయి . భక్తి పారావస్యంతో సాగించి కణ కణాల్లో మండే మంటల భక్తులు శరభ శరభ అంటూ నడుచుకుంటూ భక్తిని చాటుకున్నారు. ఈ అగ్నిగుండంలో అపశృతి చోటుచేసుకుంది భక్తి శ్రద్ధలతో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనడం వల్ల ఓ భక్తుడు అగ్నిగుండం దాటే సమయంలో సమతుల్యత కోల్పోయి అగ్నిగుండంలో పడిపోయాడు దీంతో అతని మోచేతికి బొబ్బలు ఏర్పడి స్వల్ప గాయాలు అయ్యాయి. పోలీసులు స్పందించి అతని బయటకు తీసుకువచ్చి ప్రథమ చికిత్స అందించారు. ఈ ఘటనలో కొద్దిసేపు ఆందోళన నెలకొనగా పోలీసులు, ఆలయ నిర్వాహకులు పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. అనంతరం సాయంత్రం వేళ స్వామివారిని మంగళ వాయిద్యాల మధ్య గ్రామ పర్యటన చేయడం అనంతరం వీరభద్ర స్వామి ముగిసాయి.

### జాతరలో భారీ పోలీసు బందోబస్తు

ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ముల్కనూర్ ఎస్సై రాజు ఆధ్వర్యంలో పోలీసు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. సుమారుగా 600 మంది పోలీసు లతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాతరలో పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పటిష్టమైన బందోబస్తు తో భక్తులకు ఇబ్బందులు కలగకుండా విధులు నిర్వహించారని ఆలయ చైర్మన్ ,ఈవో కందువలతో పోలీస్ సిబ్బందిని సన్మానించారు.

పారిశుద్ధ కార్మికుల సేవలు అంటు రోగాలు ప్రబలకుండా పారిశుద్ధ్య కార్మికులు నిరంతరం తమ సేవలను అందించారు. 40 మంది పంచాయతీ కార్యదర్శులు, ప్రతిరోజు ఉదయం 70 మంది మధ్యాహ్నం 70 మంది చొప్పున పారిశుద్ధ కార్మికులు, సిబ్బంది నిరంతరం క్షేత్రస్థాయిలో దేవాలయ పరిసర ప్రాంతాలలో శుభ్రం చేస్తూ బ్లీచింగ్ పౌడర్ చల్లుతూ తమ సేవలను అందించారు.భక్తుల మన్ననలను అందుకున్నారు. ఆలయ చైర్మన్, ఈవో పారిశుద్ధ కార్మికులకు సన్మానం చేశారు.

## వీరభద్ర స్వామి దర్శించుకున్న బిఆర్ఎస్ నాయకులు రాకేష్ రెడ్డి

భీమదేవరపల్లి: జనవరి 18 (ప్రభాత వార్త )





శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం బ్రహ్మోత్స వాల్లో భాగంగా ఆదివారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాకేష్ రెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. అర్చకులు స్వాగతం పలికి , కోడెను కట్టి, గుమ్మడికాయ మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే వీరభద్రుడు కొంగుబంగారమని రైతులు పాడి పంటలతో ఆరోగ్యంగా ఉండాలని రైతులు స్వామివారిని లక్షల్లో భక్తులు దర్శించుకుంటున్నారని నేను ఒరుగల్లు బిడ్డగా ఒరుగల్లు లో ఉన్న దేవాలయాన్ని ప్రతి ఏటా స్వామివారిని దర్శించుకుంటున్నానని, కొత్తపెల్లి గ్రామం నుండి వచ్చిన ఎడ్ల బండ్ల రథాల ద్వారా దేవాలయానికి నూతన శోభ సంతరించుకుందని, యాసింగిలో పంటలు సమృద్ధిగా పండాలని దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ గా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ అశోక్ ముఖర్జీ, ఆలయ ఈవో కిషన్ రావు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మండల సురేందర్, మాజీ జెడ్పిటిసి వంగ రవీందర్, మాడిశెట్టి కుమార్ స్వామి,ఎర్రోజు వినయ్, అర్చకులు రాజయ్య ,మొగిలిపాలెం రాంబాబు, వినయ్ శర్మ , బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తునపాల్గొన్నారు.

## రోగాల బారిన పడుతున్న గ్రామ ప్రజలు

ఆత్మకూర్/ ప్రభాత వార్త/ జనవరి 18/

మండలంలోని నీరుకుళ్ళ గ్రామంలో నడిబొడ్డులో బొడ్రాయి వద్ద ఉన్న విసన్న కుంటలో కోళ్ల, చేపల వ్యర్థాలు చికెన్ సెంటర్, చేపల నిర్వాహకులు వేస్తున్నా వ్యర్థాలతో తీవ్రదుర్గంధం వెదజల్లుతుందని నిత్యం రాకపోకలు సాగించే బాటసారులు విసన్న కుంట చుట్టూ ఉన్న ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి చెందిన డంపింగ్ యార్డ్ ఉన్న కొందరు చేపలు , కోళ్ళ వ్యాపారస్తులు వ్యర్థాలను వేస్తుండడంతో భరించలేని దుర్వాసనతో అనేక రోగాల బారిన పడుతున్నామని, భూగర్భ జలాలు కలుషితం అయ్యే ప్రమాదం పొంచి ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు వ్యర్థాలను ఎవరు విసన్న కుంటలో వేయకుండా డంపింగ్ యార్డ్ కు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## అభివృద్ధికి నడుం బిగించి ముందుకు సాగుతున్న 12వ వార్డు మెంబర్అర్షం రజిని సతీష్ కుమార్

ఆత్మకూరు/ప్రభాత వార్త/ జనవరి 18/



మండలంలోని నీరుకుళ్ళ గ్రామంలోఎన్నో ఏళ్లుగా మౌలిక సదుపాయాల లోటు వల్ల ఇబ్బందులు ఎదుర్కొన్న 12వ వార్డులో ఇప్పుడు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. వార్డు మెంబర్ ఎన్నికల తర్వాతి నాటినుండి అభివృద్ధినే ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని నిరంతరం పనిచేస్తున్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా స్వీకరించి, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తూ సమస్యలు త్వరగా పరిష్కారం పొందేలా చేస్తున్నారు.వార్డు పరిధిలో సమస్యలను గుర్తించి మరమ్మతులు చేపడుతున్నారు. ప్రజల భద్రత కోసం వార్డు మెంబర్ రజిని సతీష్ కుమార్ సొంత ఖర్చుతో పాత వీధి లైట్ల మరమ్మతులు చేసి కొత్త లైట్లు ఏర్పాటు చేశారు. . అలాగే తాగునీటి సమస్యను పరిష్కరించడానికి కూడా తక్షణ చర్యలు తీసుకుంటున్నారు.పారిశుద్యాన్ని మెరుగుపరచడానికి రోజువారీ చెత్త సేకరణ, కాలువల శుభ్రత, ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌లు నిర్వహించడం కొనసాగుతోంది.వీటితో 12వ వార్డు ముఖచిత్రం స్పష్టంగా మారింది. అభివృద్ధికి నడుం బిగించి, ప్రతి సమస్యకు ప్రత్యక్షంగా స్పందిస్తూ, వార్డు మెంబర్ ప్రజల నమ్మకాన్ని నిలుపుతూ ముందుకు సాగుతున్నారు.

## పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ,జంగా.రాఘవరెడ్డి



కాజిపేట్ జనవరి18(ప్రభాతవార్త)

వర్ధన్నపేట,నియోజకవర్గం,కాజిపేట్ మండలం 44 డివిజన్,బట్టుపల్లి గ్రామానికి చెందిన ఎల్లావుల.శంకర్ అనారోగ్యంతో మరణించగా,తన పార్థివ దేహానికి పూలమాల వేసి,నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలంగాణ స్టేట్ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన ,చైర్మన్,జంగా.రాఘవరెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తెలంగాణ రాష్ట్రకాంగ్రెస్ ఓబీసీ ప్రధాన కార్యదర్శి తోట్ల రాజు యాదవ్ 44 డివిజన్ కాంటెస్ట్కార్పొరేటర్,రాజారపు.స్వామి,మాజీ సర్పంచ్వీర భద్రయ్య,ల్లవు ల.రాజు,వెంకటస్వామి,మారబోయిన.రాజు,రజినికర్ రెడ్డి,దయాకర్,చీమల రాజ్ కుమార్,శ్రీకాంత్ కిరణ్,45 డివిజన్ యూత్, నాయకుడు,ఇల్లందుల.సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ మెగా క్రికెట్ టోర్నమెంట్ విజేతగా ముల్కనూర్ సీనియర్ జట్టు

భీమదేవరపల్లి:జనవరి 18 (ప్రభాతవార్త):

మండలం లోని మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ గ్రామంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జక్కుల అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో గత పది రోజులుగా నిర్వహించిన యూత్ కాంగ్రెస్ మండల స్థాయి మెగా క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసాయి.ఈ టోర్నమెంట్‌లో ముల్కనూర్ సీనియర్ క్రికెట్ జట్టు విజేతగా నిలవగా, ముల్కనూర్ జూనియర్ జట్టు రన్నర్‌గా నిలిచింది.ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పెద్ది వెంకట్ నారాయణ గౌడ్, ముల్కనూర్ గ్రామ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి, ఉప సర్పంచ్ మమత బాలకృష్ణ, మంగళపల్లి సర్పంచ్ డప్పు శ్రీను, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు చిదురాల స్వరూప, ముత్యం అశోక్ యాదవ్, హరికృష్ణ యాదవ్, పోగుల శ్రీకాంత్ తదితరులు హాజరయ్యారు.విజేత జట్టుకు కప్‌ను పెద్ది వసంత ట్రస్ట్ ఆధ్వర్యంలో అందజేయగా, రన్నర్ జట్టుకు షీల్డ్‌ను అందించారు.విజేత జట్టుకు నగదు బహుమతి ముత్యం అశోక్ యాదవ్, రన్నర్ జట్టుకు నగదు బహుమతి శ్రీరాంమోజు, చంద్రశేఖర్ గుప్తా అందజేశారు.ఈ టోర్నమెంట్‌లో భీమదేవరపల్లి మండలం నుంచి మొత్తం 26 జట్లు పాల్గొనగా, టోర్నమెంట్ విజయవంతానికి సహకరించిన ప్రతి జట్టుకు, యువతకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## పార్థివ దేహానికి నివాళులు అర్పించిన సర్పంచ్ బొమ్మినేని రమాదేవి

ధర్మసాగర్ జనవరి 18 (ప్రభాతవార్త):



హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ధర్మపురం గ్రామానికి చెందిన విశ్వబ్రాహ్మణ కుటుంబ సభ్యురాలు సిరికొండ జయమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ధర్మపురం నూతన సర్పంచిగా ఎన్నికైన బొమ్మినేని రమాదేవి రగోతం రెడ్డి మృతురాలి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. తమ వంతు సహాయంగా మృతురాలి కుటుంబానికి రూ.5,000లు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ వనమాల యాదగిరి, బైరపాక బాలస్వామి తదితరులు పాల్గొని మృతికి సంతాపం తెలిపారు.

# డిజిపిని మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ సిపి

*వరంగల్ క్రైం జనవరి 18 ప్రభాతవార్త*



వరంగల్ మామూనూర్ నాల్గవ పటాలంలో అధికారులు, సిబ్బంది కోసం నూతనంగా నిర్మించిన గృహ సముదాయంతో పాటు బ్యాట్మెంటన్ క్రీడ ఆడిటోరియాన్ని ప్రారంభించేందుకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర పోలీస్ డిజిపి బి. శివధర్ రెడ్డిని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మర్యాద పూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. డిజిపిని కలసినవారిలో వరంగల్ కమిషనరేట్ డీసీపీలు అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, దార కవిత, మామూనూర్ ఏసీపీ వెంకటేష్ వున్నారు.

# రాజకీయ దురందరుడు స్వర్గీయ ఎన్.టి.ఆర్..

### ఎన్.టి.ఆర్ వర్ధంతి సందర్బంగా పలు సామాజిక కార్యక్రమాలు..

### టిడిపి మాజీ రాష్ట్ర కార్యదర్శి చిలువేరు రవీందర్

*వరంగల్ సిటీ జనవరి 18 ప్రభాతవా*

ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో రాజకీయ విప్లవన్ని తీసుకు వచ్చిన ఘనత స్వర్గీయ విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు డా.నందమూరి తారక రామారావు అని టిడిపి సీనియర్ నాయకులు మాజీ రాష్ట్ర కార్యదర్శి చిలువేరు రవీందర్ అన్నారు. ఆదివారం మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్.టి.ఆర్ 30వ వర్ధంతి సందర్భంగా టిడిపి ఆధ్వర్యంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం పోచం మైదాన్ సర్కిల్లో అయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిలువేరు రవీందర్ మాట్లాడుతూ ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయంగా తెలుగు ప్రజల ఆరాధ్య దైవంగా నిలిచిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు. పార్టీ స్థాపించిన తొమ్మిది మాసాల్లోనే ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించి రాజకీయ వర్గాల్లో నూతన వొరవడి సృష్టించారని తెలిపారు. తెలంగాణలో పోలీస్ పటేల్ పట్వారి వ్యవస్థ ఉన్న రోజుల్లో పోలీస్ పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి మండలి వ్యవస్థను తీసుకువచ్చి ప్రజల వద్దకే పాలన తీసుకువచ్చిన నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు. ఇప్పటికీ 35 రూపాయల పెన్షన్ 2 రూపాయలకే కిలో బియ్యం కంట్రోల్ షాపులపై ధోతి చీర రైతులకు ఉచిత కరంటూ ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు మహిళలకు విద్యలో రాణించాలని పద్మావతి మహిళా యూనివర్సిటీ స్థాపించాడని తెలిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికీ అవే పథకాలు కొనసాగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సింగారపు దేవేందర్, ఏలుగు వెంకటేశ్వర్లు, శిరబోయిన రాజు, కాంద్రాతి రాజు, పోలేపాక సాయి కుమార్, బజ్జూరి వీరేశం, కాంద్రాతి శ్రీకాంత్, కాంద్రాతి చిన్న రవి, బేరా సాంబయ్య, బరిగెల ప్రభాకర్, పిట్ట సత్యనారాయణ, సింగారపు మురళి తదితరులు పాల్గొన్నారు.



# ముస్తాబైన సర్పంచుల ఓరియంటేషన్ శిక్షణా కేంద్రం "గంగాదేవి పల్లె ఈటిసి కేంద్రం"

*గీసుగొండ ప్రభాతవార్త:*

గీసుకొండ మండలంలోని గంగాదేవి పల్లె ఈ టి సి శిక్షణా కేంద్రము జిల్లాలోని 11 మండలాల నుండి 317 మంది సర్పంచులకు నాలుగు విడతల్లో జనవరి 19 నుండి ఫిబ్రవరి 20 వరకు శిక్షణ ఇవ్వనున్నారు. అందులో భాగంగా మొదటి విడుతగా 3 మండలాలలోని గీసుకొండ, చెన్నారావుపేట, సంగం మండలాల్లోని 84 మంది సర్పంచులకు శిక్షణా తరగతులను19 సోమవారము నుండి 23 వరకు నిర్వహించనున్నారు.





అందుకుగాను గంగదేవిపల్లి శిక్షణా కేంద్రంను సర్వం సిద్ధం చేశారు. సర్పంచ్లకు శిక్షణకు సరిపోయే2 సెమినార్ హాల్స్, వసతి ,భోజన సౌకర్యాల ఏర్పాటు కోసం టి వో టి లు, ఎంపీవోలు, పంచాయతీ అధికారులు ,ట్రైనింగ్ సెంటర్ మేనేజర్ అందరూ కలిసి ఏర్పాట్లు చేశారు.శిక్షణ కొరకు వచ్చే సర్పంచులు కేవలం వారికి కావలసినటువంటి వ్యక్తిగత అవసరాలను స్వతహాగా తీర్చుకునే విధంగా వస్తే సరిపోతుంది అని అధికారులు తెలిపారు .ఈ ఏర్పాట్లలో ఎంపీఓ శ్రీనివాసులు ,రాయపర్తి టిఓటి కూచన ప్రకాష్, ట్రైనింగ్ సెంటర్ మేనేజర్ కూసం రాజమోళి, గంగాదేవి పల్లె సర్పంచి కూసం స్వరూప, పంచాయతీ సెక్రెటరీ రమ్య కుమారి ,సీసీ సురేష్, మహిళా సమాఖ్య సభ్యులు, ఇతరులు ఉన్నారు.




# నేడు వరంగల్ మార్కెట్ పునఃప్రారంభం

*వరంగల్ సిటి జనవరి18 ప్రభాతవార్త*

ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ సుదీర్ఘ విరామం అనంతరం వ్యవసాయ మార్కెట్ జనవరి 19 సోమవారంపునఃప్రారంభం కానుంది. ఈనెల లో వచ్చిన 14న భోగి,15సంక్రాంతి, శుక్రవారం కనుమ, శనివారం,ఆదివారం వారాంతపు సెలవుల నేపథ్యంలో మార్కెట్ బంద్ ఉంది.సోమవారం ప్రారంభం కానుండగా రైతులు ఎక్కువగా సరుకులు తీసుకు వస్తారని అంచనా వేస్తున్నారు. ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ కు సరుకులు తీసుకు వచ్చే రైతులు నాణ్యమైన సరకులను మార్కెట్ కు తీసుకొని వచ్చి మంచి ధర పొందాలని అధికారులు సూచించారు. ఉదయం 6 గంటల నుంచి మార్కెట్లో కొనుగోళ్ల ప్రారంభం కానున్నాయని తెలిపారు.




# మేడారం జాతర 2026: టీజీఎస్ ఆర్టీసీ ప్రత్యేక బస్సు చార్జీల వివరాలు

### ఆర్టీసీ రీజనల్ మేనేజర్ డి విజయభాను

*జనవరి 18, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధి గాంచిన మేడారం సమ్మక్కసారలమ్మ జాతర2026 సందర్భంగా, భక్తుల సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టిసి) 4000 ప్రత్యేక బస్సు సర్వీసులను నడపనున్నామని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి మేడారానికి నడిపే ప్రత్యేక బస్సుల చార్జీలను ఖరారు చేస్తూ సంస్థ ఉత్తర్వులు జారీ చేసింది అని ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ముఖ్యంగామహిళలకు ఉచిత ప్రయాణం, "మహాలక్ష్మి ్ర" పథకం కింద తెలంగాణ రాష్ట్రానికి చెందిన మహిళలు, బాలికలు మరియు ట్రాన్స్ జెండర్లకు ఈ మేడారం ప్రత్యేక ఎక్స్ ప్రెస్ బస్సు సర్వీసులలో కూడా ఉచిత ప్రయాణ సౌకర్యం (జీరో ఫేర్ టికెట్) వర్తిస్తుందని సంస్థ స్పష్టం చేసింది. వివిధ ప్రాంతాల నుండి మేడారానికి బస్సు చార్జీల వివరాలు (ఒక్కరికి):

| ప్రాంతం | ఎక్స్ ప్రెస్ | సెమీడీలక్స్ | డీలక్స్ | సూపర్ లగ్జరీ | రాజధాని | గరుడప్లస |
|---|---|---|---|---|---|---|
| హైదరాబాద్ నుండి | 600, | 650, | 680, | 770, | 960, | 1110 |
| హనుమకొండనుండి | 250 | 270 | 300 | 350 | 450 | 500 |
| వరంగల్ నుండి | 250 | 270 , | 450 | 500 | | |
| కాజీపేట నుండి | 250 | 270 | 450 | 500 | | |
| జనగామ నుండి | 400 | 430 | 460 | 650 | 750 | |
| నర్సంపేట నుండి | 270, | 300 | 350 | | | |
| తొర్రూర్ నుండి | 360, | 460, | 580 | | | |
| మహబూబాబాద్ నుండి | 360 , | 410, | | | | |
| కొత్తగూడ నుండి | 330 , | 370 | 420 | | | |
| వర్ధన్నపేటనుండి | 300, | 380 | 480 | | | |
| భూపాలపల్లినుండి | 230, | 260 | 300 | | | |
| ఘన్పూర్ నుండి (ములుగు) | 200 | 220 | 250 | | | |
| ఘన్పూర్ నుండి (స్టేషన్) | 330 | 380 | | | | |
| పరకాల నుండి | 250 | 280 | | | | |
| గూడూరు నుండి | 300, | 340 | | | | |
| కాళేశ్వరం నుండి | 360 | 380, | 440 | | | |
| సిరోంచ నుండి (మహారాష్ట్ర) | 400 | 420, | 490. | | | |
| కరీంనగర్ నుండి | 390 | | | | | |



ఖమ్మం నుండి 480 గోదావరిఖని నుండి 400 మంచిర్యాల నుండి 440 కొత్తగూడెం నుండి 350 భద్రాచలం నుండి 300 ములుగు నుండి 160 ఏటూరునాగారం నుండి 80 పస్రా నుండి 80 తాడ్వాయి నుండి 60 చిట్యాల నుండి 260 ఆత్మకూరు నుండి 210 మల్లంపల్లి నుండి 190జంగాలపల్లి నుండి 150గోవిందరావుపేట నుండి 100 హుస్నాబాద్నుండి 350 హుజూరాబాద్ నుండి 320 పెద్దపల్లి నుండి 420 మంథని నుండి 350 8ఇంక్లైన్ నుండి 400 ఇల్లందు నుండి 400 మంగపేట నుండి 110పాల్వంచ నుండి 310 ఆసిఫాబాద్ నుండి 590 బెల్లంపల్లి నుండి 520 చెన్నూర్ నుండి 450 మందమర్రి నుండి 470

శ్రీరాంపూర్నుండి 430

# జనగామ వేదికనుంచే బీసీ ఎమ్మెల్యేను పుట్టిస్తాం..

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

రెడ్డిలు సర్పంచ్ నామినేషన్లు వేయడానికి భయపడటం బీసీ చైతన్యానికి నిదర్శనం అని, ఈ జనగామ వేదిక నుంచే బీసీ ఎమ్మెల్యేను పుట్టిస్తానని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. జనగామ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం





నిర్వహించిన ఆత్మీయ అభినందన సభకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హాజరై బీసీ చైతన్యాన్ని ఉద్దేశించి ఘాటుగా ప్రసంగించారు. ఈసందర్భంగా తీన్మార్ మల్లన్న మట్లాడుతూ రాష్ట్రంలో కుక్కలు, పందులకు లెక్కలు ఉన్నాయి కానీ బీసీలు ఎంతమంది ఉన్నారో లెక్కలు లేవని, జనగామలో చెరువులో చేపల లెక్కలు ఉన్నాయి కానీ అవేచేపలు పట్టే ముదిరాజ్ సోదరుల లెక్కలు లేవు" అంటూ ప్రభుత్వ విధానాలను ఆయన తీవ్రంగా విమర్శించారు. తాను కులగణన గణాంకాలు అడిగితే ఎమ్మెల్సీ అయిన తనకే సమాధానం ఇవ్వడం లేదని, కారణం ప్రభుత్వం మనది కాదని వ్యాఖ్యానించారు పార్టీల బీ-ఫారాలు మీ దగ్గర ఉండవచ్చు కానీ ఓట్లు మా బీసీల దగ్గరే ఉన్నాయని, ఇది ఎవ్వరూ మర్చిపోవద్దు" అని హెచ్చరించారు. ఇప్పటికీ కంట్రోల్ బియ్యం తిని జీవనం సాగిస్తున్న బీసీలు రాష్ట్రంలో లక్షల సంఖ్యలో ఉన్నారని, దీనికి పాలకులే బాధ్యులన్నారు. బీసీలకు జరుగుతున్న అన్యాయం ఎమ్మార్పీఎస్ నాయకులు బయటపెట్టే వరకు మనకే తెలియని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా బీసీలు రాజకీయంగా చైతన్యం అవుతూ పార్టీలు మారడం కూడా నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఇటీవలి కాలంలో ఒక్క రెడ్డి మంత్రి లేకుండా ముగ్గురు బీసీ బిడ్డలు మంత్రులయ్యేలా చేసింది బీసీ చైతన్యమేనని తెలిపారు. ఓటు విలువపై మాట్లాడుతూ, వెయ్యి రూపాయలతో రెడ్డి ఓటు కొనలేరు, వాళ్లు అమ్మరు.. అని, మరి మన ఓటుకు విలువ లేదా అని ప్రశ్నించారు. మనం కూడా ఓటు అమ్ముకోకుండా ఉండలేమా అని ప్రశ్నించారు. 42శాతం రిజర్వేషన్ అమలుకాదని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన మాటలే నిజమయ్యాయని గుర్తు చేశారు. రాష్ట్రంలో 13లక్షల 20వేల రెడ్డి జనాభాకు 45మంది ఎమ్మెల్యేలు ఉండగా, 60శాతం బీసీలకు కేవలం 20మంది మాత్రమే ఎమ్మెల్యేలు ఉండటం అన్యాయమన్నారు. ప్రభుత్వ పథకాలలో ఖర్చు చేసే డబ్బంతా మన శ్రమ, మన రక్తం, మన సంపదేనని పేర్కొన్నారు. అలాగే బీసీ డిక్లరేషన్ పేరుతో 20వేల కోట్లు ఖర్చు చేస్తామని చెప్పి, కేవలం 2వేల కోట్లు మాత్రమే ఖర్చు చేయడంపై మండలిలో ప్రశ్నించగా ఎవరూ స్పందించలేదని విమర్శించారు. గ్రామస్థాయిలో సర్పంచ్‌లకు పూర్తి అధికారాలు ఉన్నాయని, తమ గ్రామాల అభివృద్ధికి ధైర్యంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ఉన్న 28టోల్ గేట్లు రెడ్డి వర్గాలవేనని, ఇది అధికార అసమానతకు నిదర్శనమన్నారు. అంబేద్కర్ తన కుటుంబాన్ని త్యాగంచేసి హక్కులు కల్పించినందువల్లే ఈరోజు మీరు సర్పంచ్ పదవిలో ఉన్నారని గుర్తు చేశారు. రెడ్డిలు సర్పంచ్ నామినేషన్లు వేయడానికి



భయపడటం మీ బీసీ చైతన్యానికి నిదర్శనం అని, ఈ వేదిక నుంచే బీసీ ఎమ్మెల్యేను పుట్టిస్తాం అని మల్లన్న ప్రకటించారు. సభకు హాజరైన ప్రతి బీసీ సర్పంచ్‌ను గౌరవించుకుంటున్నామని తెలిపారు. మన బీసీల కోసమే తెలంగాణ రాజ్యాధికార పార్టీ వచ్చింది. మీరు ఏపార్టీలో ఉన్నా, సమయం వచ్చినప్పుడు కలుద్దాం, నిలుద్దాం, గెలుద్దాం. అప్పటివరకు మీకు ఏ కష్టం వచ్చినా బీసీ జేఏసీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ, తీన్మార్ మల్లన్న మీకు అండగా ఉంటారని హామీ ఇచ్చారు. ఈ సభ బీసీల్లో రాజకీయ చైతన్యాన్ని మరింత పెంచిందని, రాబోయే రోజుల్లో బీసీ రాజ్యం దిశగా అడుగులు పడతాయని పాల్గొన్న నాయకులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో బీసీ ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలుగుజాతి ఆరాధ్యదైవం స్వర్గీయ నందమూరి

రఘునాథపల్లి, జనవరి 18 ప్రభాతవార్త :

తెలుగుజాతి ఆరాధ్యదైవం బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు అని తెలుగు దేశంపార్టీ మండల అధ్యక్షులు బొక్క చంద్రబాబు అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వర్ధంతి సందర్భంగా రఘునాథపల్లి మండలకేంద్రంలో మండలపార్టీ అధ్యక్షులు బొక్క (చంద్రబాబు) రామచంద్రయ్య ఆధ్వర్యంలో స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి పండ్లు పంపిణీ చేశారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాలకు అండగా ఉంటూ సమాజంలో అనేక రుగ్మతలను రూపుమాపి స్త్రీలకు ఆర్థిక, సామాజిక స్వేచ్ఛను కల్పించిన గొప్పవ్యక్తి అని కొనియాడారు. ఈనాటి తరం యువకులు నాడు ఎన్టీఆర్ చేసిన సంస్కరణలను రాబోయే రోజులలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకురావడానికి ప్రజలు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంతకుముందు ఇటీవల నూతనంగా ఎన్నికైన మండల రఘునాథపల్లి గ్రామ సర్పంచ్ బొల్లం ఉమా రాజీవులను మాజీ జెడ్పిటిసి బొల్లంపద్మను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎడ్ల మల్లేష్, ఉమ్మాగోని నరసయ్య, ఎండీ.జహంగీర్, దశరథ, యాదగిరి, రామారావు, తానాజీ, అడ్డూరి శ్రీనివాస్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబానికి భారం కాకూడదని వృద్ధురాలు ఆత్మహత్య

బచ్చన్నపేట, జనవరి 18 ప్రభాతవార్త :



వయస్సు పైబడి కుటుంబానికి భారమవుతున్నా అనుకున్న ఓ వృద్ధురాలు జీవితంపై విరక్తిచెంది ఉరివేసుకోని ఆత్మహత్య చేసుకున్న సంఘటన బచ్చన్నపేట మండలంలోని చిన్నరామచర్ల లో చోటుచేసుకుంది. చిన్నరామచర్ల గ్రామానికి చెందిన అచ్చిన ఎల్లమ్మ(78) కొన్నిరోజులుగా తన పనులు తాను చేసుకోలేకపోతున్న అని భాదపడుతు కుటుంబానికి భారమవుతున్న కారణంగా జీవితంపై విరక్తిచెంది ఆత్మహత్య చేసుకున్నట్లు మృతురాలు కుమారుడు తెలిపారు. మృతురాలికి ఒక కొడుకు, కొడలు, ఒక మనువడు, ఇద్దరు మనువరాళ్లు ఉన్నారు. సంఘటన స్థలాన్నికి ఎస్ఐ హమీద్ చేరుకొని కేసు నమోదుచేసి దర్యప్తు చేస్తున్నారు.

## ఖమ్మం బహిరంగసభకుతరలిన నాయకులు

రఘునాథపల్లి, జనవరి 18 ప్రభాతవార్త :



ఖమ్మంలో జరిగే సిపిఐ పార్టీ శతాబ్ది ముగింపు భారీ బహిరంగ సభకు రఘునాథపల్లి మండలం నుండి వాహనాలలో పెద్దఎత్తున సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు బయలుదేరగా జనగామ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు, మండల కార్యదర్శి కావటి యాదగిరి పార్టీ జెండా ఊపి వాహనాల ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి కందుకూరు మల్లేశం, మండల నాయకులు మడిగంటి సోమయ్య, గుండ్ల మురళి, గందె వెంకటేశ్వర్లు, అంజయ్య, సోమయ్య, సాదం అశోక్, కావటి కీర్తిక, గొంగళ్ళ వెంకటయ్య, చాడ ఎల్లయ్య, నాల్కపల్లి దావీదు, దయాకర్, గొంగల్లా మహేందర్, శ్రీకాంత్, గణేష్, ప్రవీణ్, సుధాకర్, మహేందర్, ఏలియా తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



## రోడ్డుభద్రత మాసోత్సవాలలో భాగంగా డ్రాయింగ్ పోటీలు




జనగామ టౌన్, జనవరి 18 ప్రభాతవార్త :

జాతీయ రోడ్డుభద్రత మాసోత్స వాలలో భాగంగా ఆదివారం రవాణాశాఖ ఆధ్వర్యంలో రోడ్డుభద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు రవాణశాఖ అధికారులు తెలిపారు. ఈసందర్భంగా జరిగిన మాసోత్స వాలలో కార్యక్రమంలో భాగంగా డ్రాయింగ్ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రవాణాశాఖ అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీసీరోడ్డు మంజూరుకోసం ఎమ్మెల్యేకు వినతి



బచ్చన్నపేట, జనవరి 18 ప్రభాతవార్త :

లింగంపల్లి నుండి కొత్తజాలకు సిసిరోడ్డు మంజూరు చేయాలని లింగంపల్లి సర్పంచ్ మద్దికుంట రాధాకృష్ణ రెడ్డి, కొత్తజాల సర్పంచ్ లావణ్య ధర్మేందర్ సింగ్ కలిసి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా లింగంపల్లి నుండి కొత్తజాల వరకు నూతన బీటి రోడ్డు మంజూరు చేయుటకు లింగంపల్లి సర్పంచ్ రాధాకృష్ణారెడ్డి, కొత్తజాల సర్పంచ్ లావణ్య ధర్మేందర్‌సింగ్ కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి ఉప సర్పంచ్ మేడబోయిన నవీన్, కొత్తజాల వార్డుసభ్యుడు మొగిలి చంద్రయ్య, మాజీ ఉపసర్పంచ్ ఎండి.జలీల్, గ్రామ శాఖ అధ్యక్షుడు చెప్పాల మహిపాల్ పాల్గొన్నారు.

## తండ్రి మందలించాడని యువకుడి ఆత్మహత్య

బచ్చన్నపేట, జనవరి 18 ప్రభాతవార్త :



తండ్రి మందలించాడని యువకుడు ఉరివేసుకోని ఆత్మహత్య చేసుకున్న సంఘటన బచ్చన్నపేట శివారు ఎద్దు గూడెంలో చోటుచేసుకుంది. బచ్చన్నపేట గ్రామం శివారు ఎద్దుగుడెంకు చెందిన ఎద్దు విగ్నేశ్వర్ తనకు ఇద్దరు కుమారులు ఉండగా అతని భార్య, తన చిన్న కుమారుడు ఎద్దు అరవిందు(19) పొలం పనులకు వెళ్ళగా అక్కడ తండ్రి మందలించాడని అతని చిన్న కుమారుడు శనివారం రాత్రి అతని వ్యవసాయబావి వద్దగల మామిడిచెట్టుకి పశువులను కట్టేసే తాడుతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సంఘటన స్థలానికి ఎస్ఐ హమీద్ చేరుకొని కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పట్టణాభివృద్ధే ప్రధాన ధ్యేయం

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

నర్సంపేట, జనవరి 18, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని పలు వార్డులలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు రూ.80 కోట్లతో పట్టణంలోని అన్ని వార్డులలో సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు సైడు కాల్వల నిర్మాణం చేపడుతున్నామని ఇప్పటికే కొన్ని వార్డులలో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి అయ్యాయయని కొన్ని వార్డులలో పనులు జరుగుతున్నాయన్నారు. ఈ సందర్భంగా ముత్తోజిపేట గ్రామంలో రూ80లక్షల రూపాయలతో సెంట్రల్ లైటింగ్ పనులను ప్రారంభించారు. అదేవిధంగా నాల్గో వార్డులో 30లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం, 7వ వార్డులో రూ.40లక్షలతో బైపాస్ మార్కెట్ నుంచి కటమయ్య దేవాలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణం, 10 వార్డులో 30లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం 17వ వార్డులతో 70లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా మున్సిపాలిటిలో విలీన గ్రామాల అభివృద్ధికి కూడా కృషిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పెండెం రామానంద్ పాటు ఆయా వార్డులలో ఉన్న ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పట్టణ సమస్యల పట్ల చిత్తశుద్ధి కలిగిన నాయకులను గెలిపించాలి

నర్సంపేట, జనవరి 18, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణ సమస్యలపై అవగాహన పరిష్కరించాలని పట్టుదల చిత్తశుద్ధి కలిగిన అభ్యర్థులను ఆదరించాలని ఈ క్రమంలో ఎంసిపిఐ(యు) బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం నర్సంపేట పట్టణ పరిధిలోని 4 17 19 20 వార్డుల ఎం సి పి ఐ (యు) ముఖ్య కార్యకర్తల సమావేశం కామ్రేడ్ బండారి మల్లేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రమేష్ మాట్లాడుతూ జనాభాప రంగా నర్సంపేట మున్సిపాలిటీగా అవతరించిన అందుకు తగిన విధంగా మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందుతున్నాయని పట్టణ ప్రజలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని నిలువ నీడ లేక ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుని దశాబ్దాల తరబడి నివాసం ఉంటున్న పట్టించుకునే నాధుడే లేడని ప్రభుత్వ పథకాలు అధికార పార్టీ కార్యకర్తలకే అందుతున్నాయి తప్ప అర్హులకు చెందడం లేదని ఇలాంటి పరిస్థితుల్లో పట్టణ ప్రజా సమస్యలపై అవగాహన పరిష్కరించాలని చిత్తశుద్ధి కలిగిన అభ్యర్థులను మున్సిపాలిటీ ఎన్నికల్లో కౌన్సిలర్ గా ఎన్నుకోవాలని ఈ క్రమంలో ఎం సి పి ఐ యు పట్టణ సమస్యలపై నిరంతరం పోరాడుతూ పరిష్కారానికి ప్రయత్నిస్తుందని ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఎం సి పి ఐ (యు) అభ్యర్థులను ఆదరించి గెలిపించాలని కార్యకర్తలు అందుకు అనుగుణంగా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, పట్టణ నాయకులు మోటం సురేష్, గడ్డం స్వరూప, రామగిరి యాదగిరి, ఈర్ల రాజు, గడ్డం పవన్, కళ్యాణ్, బంగారు సందీప్, చామంతుల రాములు, మేడిద ప్రమీల, కుక్కల పద్మ, రాజు, రమేష్, ఐలయ్య పాల్గొన్నారు.

# అధికారులతో కుమ్మక్కయి దోచుకుంటున్న అధికార పార్టీ నాయకులు

**-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

నర్సంపేట, జనవరి 18, ప్రభాతవార్త



నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, అధికార పార్టీ నాయకులు అధికారుల సహకారంతో మైనింగ్ మోరం దండ యదేచ్ఛగా కొనసాగిస్తున్నారని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నర్సంపేట మండలం రాజుపేట ఏజెన్సీ శివారు ముత్యాలమ్మ తండా గ్రామపంచాయతీ పరిధిలో మట్టిని తోడి సొమ్ము చేసుకుంటున్నారన్నారు. మున్సిపాలిటీ అధికారులు, మైనింగ్ అధికారులు, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులకు కూడా ఇందులో వాటాలు ఉన్నాయి. రాత్రంతా ఇతర ప్రాంతాలకు కూడా వందల టిప్పర్ల పురం తరలిస్తూ దందా సాగిస్తున్నారు. పిశాచట్టం వన్ ఆఫ్ సెవెన్ టీ చట్టాలకు తూట్లు పొడుస్తూ అధికార పార్టీ నాయకులు దందా కొనసాగిస్తున్నారని, ఒకే సిండికేట్ ద్వారానే జరగాలని చెప్పి మిగతా వాళ్లను మనం తరలించకుండా బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. దాడులు చేయడం, మహిళలను కొట్టడం, దూషించడం, పోలీసులు బెదిరించడం చేస్తున్నారు. దామెర చెరువులో లోతుగా మట్టి తవ్వడం వల్ల ఊటలు వచ్చి భవిష్యత్తులో మెడికల్ కళాశాలకు సమస్య ఉంది అని ఎన్ఐఏ అధికారులు చెప్పినప్పటికీ పట్టించుకునే నాధుడే లేడన్నారు. నిబంధనల ప్రకారం ఎంత లోతు, ఎంత వెడల్పు తీసినటువంటి వివరాల సేకరణ కూడా చేయడం జరిగిందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా మట్టిని తవ్వుతున్నారు. దీనిపై ప్రత్యేక విచారణ జరగాలని, ఈ విచారణ ప్రభుత్వానికి ఎన్ని చెప్పినా వాళ్ళు పట్టించుకోవడం లేదు. నర్సంపేటలో దొంగలు, చీకటి కలిసి దోపిడీ అరాచకాలకు తెలియజేయడంతో వీరి ఆగడాలను అడ్డుకునే నాధుడే కరువయ్యాడు. హైకోర్టులో వీళ్ళందరి పైన బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కమిటీ ద్వారా ఆధారాలతో పిల్ దాఖలు చేయనున్నాం. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, ఖానాపూర్ మాజీ ఎంపీపీ, జిల్లా నాయకులు, పట్టణ పార్టీ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, బిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు, క్లస్టర్ బాధ్యులు పట్టణ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# పదేండ్ల మీ అరాచకాలు ప్రజలు మర్చిపోలేదు



నర్సంపేట, జనవరి 18, ప్రభాతవార్త

మీరు ఏం వ్యాపారాలు చేసి వందల కోట్ల రూపాయల ఆస్తులు ఎలా సంపాదించారో ప్రజలకు వివరణ ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ డిమాండ్ చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూనీ చుట్టు పక్కల ఉన్న నాయకులు చేసిన మట్టి దందాలు, భూ కబ్జాలు, గ్రీన్ ల్యాండ్ ఆక్రమణలు వంటి అనేక అక్రమాలు ప్రజలంతా గమనిస్తున్నారని, నైతిక విలువలు లేని రాజకీయ లబ్ధి కోసం వ్యాఖ్యలు చేయడం తగదని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిపై మండిపడ్డారు. మా ఎమ్మెల్యే మాధవరెడ్డి కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపడుతున్నారని, అభివృద్ధిని ప్రజలు స్పష్టంగా గమనిస్తున్నా రని తెలిపారు. పదేండ్లు అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా సొంత ప్రయోజనాల కోసం కమిషన్ల కోసం దందాలు చేసి వందల కోట్లను సంపాదించుకున్న మీరు మా నాయకుడు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గురించి మా పార్టీ నాయకులపై మాట్లాడే నైతిక హక్కు లేదని పదేండ్లు మీరు చేసిన అరాచకాలు ఇంకా ప్రజలు మర్చిపోలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, వరంగల్ జిల్లా ఓబీసీ అధ్యక్షులు ఓర్సు తిరుపతి, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, నర్సంపేట పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బల రమణారెడ్డి, మాదాసి రవి, పంబి వంశీకృష్ణ, మాజీ ఎంపిటిసి చింతల సాంబ రెడ్డి, నర్సంపేట పట్టణ మహిళా అధ్యక్షురాలు ధోని కీర్తన, బాణాల ప్రసన్న శ్రీను ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




# సర్పంచ్‌తో సహా వార్డు సభ్యులు కాంగ్రెస్‌లో చేరిక



చెన్నారావుపేట, జనవరి 18, ప్రభాతవార్త

సర్పంచ్‌తో సహా పలువురు వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరిన సంఘటన మండలంలోని సూర్యాపేట తండా గ్రామంలో నెలకుంది సూర్యపేట తండా ధారావతు పీరి స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచి గెలుపొందారు. అభివృద్ధిని కాంక్షిస్తూ అధికార కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకున్నారు. కాగా మండల పార్టీ అధ్యక్షులు సిద్ధన రమేష్ ఆధ్వర్యంలో సర్పంచ్ తో సహా పలువురు వార్డు సభ్యులు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ శాలువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ లో చేరిన వారిలో వార్డు సభ్యులు రమేష్, మానస, బుజ్జి, కవిత, ఉప సర్పంచ్ లక్ష్మణ్, వెంకటేష్, చందు, శ్రీను, శివ, సుధాకర్, దేవ్‌సింగ్, సుధాకర్, బాలాజీ తదితరులు ఉన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ఐక్యంగా ఉండి అభివృద్ధికి పాటుపడాలని ఇందుకోసం తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అమీనాబాద్ గ్రామ సర్పంచ్ ధార రంజిత్, మాజీ సర్పంచ్ కిషన్ నాయక్, ఉప సర్పంచ్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బండి హరీష్, మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ బహిరంగ సభకు తరలిన నాయకులు

నర్సంపేట, జనవరి 18, ప్రభాతవార్త




భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల అఖిల భారత స్థాయి ముగింపు ఉత్సవాలు చలో సిపిఐ బహిరంగ సభకు స్థానిక నర్సంపేట నుండి ఆదివారం నర్సంపేట సివిల్ సప్లై హమాలీ కార్మికుల గోదాం ప్రాంగణం యందు రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్ ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు. కార్మికులు ఖమ్మం జిల్లా పట్టణంలో జనసేన కవాత్తు ఎస్సార్ బీజీఎన్ఆర్ డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ లో మధ్యాహ్నం మూడు గంటలకు సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన బహిరంగ సభకు తరలి వెళ్తున్న కార్మిక ప్రయాణ వాహనాలకు జెండా ఊపి తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో గుంపెల్లి మునీశ్వర్, బక్కెర కిషోర్, రాయరాకుల సతీష్, తిప్పటి కుమారస్వామి, తిప్పటి వీరస్వామి, కొత్తగట్టు నరసింహ, దేవులపెల్లి అనిల్, దేవులపెల్లి ప్రభాకర్, మిట్టపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు

నర్సంపేట, జనవరి 18, ప్రభాతవార్త



విశ్వవిఖ్యాత నట సార్వభౌమ పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి వేడుకలు నర్సంపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. తదనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నర్సంపేట ఇంచార్జ్ అడప నర్సింగరావు మాట్లాడుతూ వారికి రాజకీయాల్లో ఎస్సీ ఎస్టి బీసీ మైనార్టీలకు అలాగే వెనుకబడిన వర్గాల వారికి రాజకీయంగా అవకాశాలు కల్పించిన గొప్ప నాయకుడు ఎన్టీ రామారావు రెండు రూపాయలకు కిలో బియ్యం ఆడపిల్లలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తీసుకురావాలని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే 29 3 1982 హైదరాబాదు నగరంలో న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో అభిమానుల మధ్య తెలుగుదేశం పార్టీ నామకరణం చేసాడు. ప్రజల కోసం ప్రజా సంక్షేమం కోసం మీరు వేసిన బాటనే రేపటి చరిత్రకు దారి ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కొక్కు జంపయ్య, అల్లాడి వెంకట్ నారాయణ, పంచమర్తి రామారావు, తోట వెంకన్న, చందు, కొంగర నాగేశ్వరరావు, కుర్ర రాజు, సెంచరావు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధిపై అసత్యపు ఆరోపణలు మానుకోవాలి

రెండేళ్ల సమయంలో రూ.350 కోట్లకు పైగా నిధులతో
పలు అభివృద్ధి పనులు చేపట్టాం..
మరో రూ.150 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకి
జీవో లు తీసుకొచ్చాం..
మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం..
విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..



**భూపాలపల్లి, జనవరి 18, ప్రభాతవార్త** భూపాలపల్లి మున్సిపాలిటీ అభివృద్ధిపై కొందరు కావాలని అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని,వాటిని తక్షణమే మానుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు. ఆదివారం భూపాలపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్, పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, మరికొంత మంది ముఖ్య నేతలు మరియు మాజీ కౌన్సిలర్లతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... గడిచిన రెండేళ్ల సమయంలో భూపాలపల్లి మున్సిపాలిటీ లోని అన్ని వార్డుల్లో సుమారు రూ.350 కోట్లకు పైగా నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. అదేవిధంగా, మరో రూ.150 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకి జీవో లు కూడా రెండు రోజుల కిందట తీసుకొచ్చామని తెలిపారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే కొందరు నేతలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు మీకు బుద్ధి చెప్పి, 30 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రజలు ఆశీర్వదించి, అత్యధిక మెజారిటీ ఇచ్చి గెలిపించుకోవడం ఖాయమన్నారు. మున్సిపాలిటీలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధం తదితర సౌకర్యాలకు ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టిందని తెలిపారు. ఇప్పటికే అనేక పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంటే, మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసం కొందరు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. అభివృద్ధి పనులపై ఎవరికైనా సందేహాలు ఉంటే అధికారికంగా వివరాలు తెలుసుకోవచ్చని, కానీ ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం సరికాదని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. భూపాలపల్లి పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసే బాధ్యత తమదేనని, ప్రజలు రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించుకోవాలని కోరారు.

# భారత గడ్డపై సిపిఐ వందేళ్ళ ముగింపు వేడుకలు

**భూపాలపల్లి, జనవరి 18, ప్రభాతవార్త**




ఖమ్మంలో జరిగే సిపిఐ 100 సంవత్సరాల ముగింపు వేడుకలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి సిపిఐ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లినట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ తెలిపారు. ఆదివారం ఖమ్మంలో జరిగే 100 ఇండ్ల ముగింపు బహిరంగ సభకు రాజ్ కుమార్ జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. భారత గడ్డపై ఖమ్మం జిల్లాలో కనివిని ఎరగని రీతిలో సిపిఐ వందేళ్ల వేడుకలకు జిల్లా నుండి 14 బస్సులతో సుమారు వెయ్యి మంది పార్టీ శ్రేణులు, ఏఐటీయూసీ కార్మిక వర్గం పెద్ద ఎత్తున తరలి వెళ్లారని అన్నారు. భారత గడ్డపై మొట్టమొద టిసారి ఖమ్మం పట్టణంలో నిర్వహిస్తున్న సిపిఐ దశాబ్ది ఉత్సవాల ముగింపు సభ అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ ముగింపు సభలకు సిపిఐ జాతీయ నాయకత్వంతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు.జయశంకర్ భూపాల పల్లి జిల్లా వ్యాప్తంగా 12 మండలాల నుండి భూపాలపల్లి పట్టణ కేంద్రం లో సిపిఐ నాయకులు ఖమ్మం బయలుదేరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్య దర్శి గురిజేపల్లి సుధాకర్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మోట పలుకుల రమేష్, సోతుకు ప్రవీణ్ కుమార్, క్యాతరాజ్ సతీష్, కొరిమి సుగుణ, మాతంగి రామచందర్, ఎండి ఆసిఫ్ పాషా, వేముల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేయాలి

**భూపాలపల్లి, జనవరి 18, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ ఎన్నికల్లో గులాబీ జెండాను ఎగురవేయాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి కోరారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు కాకతీయకాలనీ, 16వ వార్డు రాంనగర్, 4వ వార్డు కార్లమార్క్స కాలనీ ప్రాంతాలలో రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ముఖ్య కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ విజయానికి కార్యకర్తలు కష్టపడాలన్నారు. వార్డులలో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో కార్యకర్తల అభిప్రాయాలకు అధిక ప్రాధాన్యత ఉంటుంది. "మీరందరూ చర్చించి, మీరే ఒక్కరిని ఎంపిక చేసుకుని, ఎంపికైన అభ్యర్థిని గెలిపించే బాధ్యత కూడా మీదే" అని కార్యకర్తలకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. అలాగే, ప్రతి కార్యకర్త తన వార్డులో ప్రజల మధ్య ఉండి, పార్టీ విధానాలు, గత పాలనలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని,కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన దొంగ హామీలను పిలుపునిచ్చారు. క్రమశిక్షణతో, సమన్వయంతో పని చేస్తే మున్సిపాలిటీపై పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు,వార్డు స్థాయి కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

**భూపాలపల్లి, జనవరి 18, ప్రభాతవార్త**

భూపాలపల్లి నియోజకవర్గం లోని గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి గ్రామ వాస్తవ్యులు "కాంతల పాపిరెడ్డి" మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదివారం వారి ఇంటికీ చేరుకొని వారి కుటుంబ సభ్యులు జైపాల్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, సమ్మిరెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట కుటుంబ సభ్యులు, మాజీ పిఏసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఏడెల్లి మల్లారెడ్డి, నాయకులు కంచరకుంట్ల రవీందర్ రెడ్డి, మొగిలి శ్రీనివాస్, మార్క వేణు, ఒద్దుల లక్ష్మారెడ్డి, గొర్రె సాంబరెడ్డి, ఒద్దుల శ్రీకాంత్ రెడ్డి, ఒద్దుల సమ్మిరెడ్డి, రెడ్డి గణపతిరెడ్డి, ఉన్నారు



## జయశంకర్ వార్త



# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ సిరికొండ.

**చిట్యాల, జనవరి 18 ప్రభాతవార్త:**



మండల కేంద్రానికి చెందిన గుర్రపు రామస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ స్పీకర్, శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట బి ఆర్ఎస్ నాయకుడు గురుకుంట్ల కిరణ్, ఏబీవీపీ హాస్టల్ వెల్ఫేర్ నాయకుడు వేల్పుల రాజకుమార్ , తదితరులు ఉన్నారు.

# మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎస్సై శ్రావణ్ కుమార్.

**చిట్యాల, జనవరి 18 ప్రభాతవార్త:**



మండల కేంద్ర శివారు రామ్ నగర్ కాలనీకి చెందిన గుర్రపు రామస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులను ఎస్సై శ్రావణ్ కుమార్ పరమశించి, తన సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట ఏఎస్ఐ సమ్మిరెడ్డి, కానిస్టేబుల్ నాగరాజు, ఏబీవీపీ హాస్టల్ వెల్ఫేర్ నాయకుడు రాజ్ కుమార్, మృతుడి సోదరుడు గుర్రపు నరసయ్య తదితరులు ఉన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి ఎస్సై సతీష్..

**భూపాలపల్లి రూరల్, జనవరి 18, ప్రభాతవార్త:** యువత ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని స్థానిక మున్సిపాలిటీ గ్రౌండ్ లో ఆదివారం ఆరివ్ ఏ లైవ్ ప్రోగ్రాంలో భాగంగా భూపాలపల్లి సతీష్ పాల్గొని ప్రతి సంవత్సరం రోడ్డు భద్రత నియమాలు పాటించక రాష్ట్రంలో సుమారు ఏడు వేల మంది దాకా ప్రాణాలు కోల్పోతున్నారని వారిలో ఎక్కువమంది యువత ఉండడం దురదృష్టకరమని ఎదుగుతున్న యువత ప్రతి ఒక్కరు తప్పనిసరిగా బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ పెట్టుకుని సెల్ ఫోన్ ఉపయోగించకుండా, ఓవర్ స్పీడ్ వెళ్లకుండా చేరుకోవలసిన గమ్యానికి క్షేమంగా చేరాలని భూపాలపల్లిలో ఎవరైనా మైనర్లు వాహనం నడిపినట్లు మా దృష్టికి వస్తే వాహనాలు సీజ్ చేసి వారిపై కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా మాట్లాడారు..ఈ కార్యక్రమంలో బ్లూ కోర్ట్ కానిస్టేబుల్ లక్ష్మణ్, వెంకటేష్, రాంబాబు జంగేడు భూపాలపల్లి క్రీడాకారులు యువత పాల్గొన్నారు.



# గంధంపల్లి సంతలో కల్తీ మటన్ దందా...!

**బయ్యారం,ప్రభాత వార్త,జనవరి 18:**

మండలంలోని గం ధంపల్లిలో ఆదివారం వా రాంతపు సంతలో కల్తీ మాంసం విక్రయాలు చేపడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రోగాల బారిన బడిన గొర్రెలు మేకలను కట్ చేసి మాంసం విక్రయాలను చేస్తున్నారు.మేకలను కోసి గొర్రెపోతు మాంసంగా చిత్రీకరించి వాటి అవయవాలను మేక మాంసాన్ని కట్టి కిలో 800 నుంచి 1000 రూపాయలకు విక్రయాలు యదేచ్ఛగా కొనసాగిస్తున్నట్లు మాంసం కొనుగోలు దారులు పెద్ద ఎత్తున ఆరోపిస్తున్నారు.దీనిని కట్టడి చేయవలసిన వెటర్నరీ అధికారులు అటువైపు కూడా కన్నెత్తి చూడకపోవడంతో మాంసం విక్రయదారులు ఆడింది ఆట పాడింది పాటగా మారింది.దీనితో మాంసం వినియోగదారులు మోసాలకు గురి అవుతు న్నట్లు వాపోతున్నారు. దీనిపై గంధంపల్లి వెటర్నరీ డాక్టర్ భూక్యా లక్ష్మి ్మని వివరణ కోరగా మాకు పైనుంచి ఆదేశాలు లేవని ఆదేశాలు ఉంటే పర్యవేక్షణ చేసి చర్యలు తీసుకుం టామని బదులిచ్చారు.



# తిర్లాపురంలో రెండు రోజుల పాటు ఘనంగా బ్యాడ్మింటన్ పోటీలు

గార్ల - ప్రభాతవార్త:



తిర్లాపురం గ్రామంలో రెండు రోజుల పాటు నిర్వహించిన బ్యాడ్మింటన్ పోటీలు అత్యంత ఉత్సాహంగా, విజయవంతంగా ముగిశాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ జిల్లా స్పెషల్ నోడల్ అధికారి డా. రాజ్‌కుమార్ జాదవ్,మర్రిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్య రామ్‌సింగ్, ఉపసర్పంచ్ బానోత్ జిల్లీ శంకర్, ఒకటో వార్డు సభ్యులు మాళోత్ లాల్ సింగ్ (చిన్న) హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా డా. రాజ్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ యువత మత్తు పానీయాలు, డ్రగ్స్, గంజాయి వంటి వాటికి దూరంగా ఉండాలని, క్రీడల ద్వారానే ఆరోగ్యకరమైన భవిష్యత్తు సాధ్యమని సూచించారు.సర్పంచ్ భూక్య రామ్‌సింగ్ మాట్లాడుతూ ప్రతి గ్రామానికి గ్రంథాలయం, వ్యాయామశాల (జిమ్) అవసరమని,తన పదవీకాలంలో వీటిని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఉపసర్పంచ్ బానోత్ జిల్లీ శంకర్ మాట్లాడుతూ ఇలాంటి క్రీడా పోటీలు మానసిక ఒత్తిడిని తగ్గించి శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు.వార్డు సభ్యులు మాళోత్ లాల్ సింగ్ (చిన్న) మాట్లాడుతూ గ్రామంలో క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల గ్రామ ఐక్యత మరింత బలపడుతుందని తెలిపారు.బహుమతుల దాతలుగా డబుల్స్ - మాళోత్ లాల్ సింగ్ (శ్రీచంద్యా)సింగిల్స్ - డా. బానోత్ మంగీలాల్ ఇచ్చారు.సింగిల్స్ విజేతలు మాళోత్ రాజ్‌కుమార్, రాంకుమార్,భూక్య పవన్ రాకేష్,డబుల్స్ విజేతలు:మాళోత్ రాంకుమార్, పాల్తియా, వినోద్,అవినాష్,విశాల్,మాళోత్ శాంతికుమార్,మాళోత్ కీర్తన్ గెలుపొందారు.గ్రామంలోని మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ క్రీడా సంబరాలను ఘనంగా విజయవంతం చేశారు. నిర్వాహకులను గ్రామ పెద్దలు, అతిథులు అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాళోత్ ఫుల్ సింగ్, మాళోత్ శంకర్, భూక్య బద్రు, మాళోత్ ఆలియా, మాళోత్ భావుసింగ్, మాళోత్ శంకర్, భూక్య శంకర్, మాళోత్ నెహ్రూ, రిఫరీలు మాళోత్ శేఖర్, మాళోత్ రాంకుమార్, మాళోత్ శాంతికుమార్, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు పాల్తియా వినోద్, మాళోత్ చంద్రశేఖర్, రాజు, మురళి, మోహన్ లాల్, మాళోత్ తేజిత్ (చంటి), పవన్ రాకేష్, హితేష్, కర్ణ, వరం, కార్తీక్, కీర్తన్, గౌతమ్, పందరి లాల్, కోవిద్ తదితరులు పాల్గొన్నారు.

## జోగాపూర్‌లో ఘనంగా సీతారాముల స్వామి జాతర

### -భారీగా తరలివచ్చిన భక్త జన సందోహం

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో వెలసిన శ్రీ సీతా రాముల స్వామి జాతర ఆదివారం ఘనంగా జరిగింది, ప్రతి సంవత్సరం మాఘ మామాస్య రోజున స్వామి వారి జాతరను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది, ఈ సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జాతర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, వేకువజామునే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శన అవకాశాన్ని కల్పించారు, స్వామివారిని సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్, రాంరావుపల్లి సర్పంచ్ నరాగు ల వాణి గంగ స్వామి బిజెపి మండల అధ్యక్షులు మొకిలే విజేందర్ నాయకులు గజవాడ రాము,పులి మనోహర్, సంతపురి బాలు దర్శించుకుని పూజలు చేశారు, భక్తులకు స్థానిక సర్పంచ్ మహమ్మద్ సహజన్ సమీర్, ఉపసర్పంచ్ గంట మల్లేశం, మాజీ ఎంపీటీసీ కనకయ్య ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మద్దిరాల ప్రవీణ్, అమరబండ రాజు, జస్వంత్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

## రామప్ప ఆలయంలో చల్మెడ ప్రత్యేక పూజలు

**వేములవాడ, ప్రభాతవార్త:**

వేములవాడ అర్బన్ మండలం కొడుముంజ గ్రామంలో ఆదివారం రామప్ప రామలింగేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ వేడుకకు బిఆర్ఎస్ వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మీనరసింహ రావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు, గ్రామ సర్పంచ్ కదిరి రాజు, ఉప సర్పంచ్ వేముల నాగరాజు, వైస్ ఎంపిపి రవి చంద్ర రావు,మల్లేశం, కనుకయ్య తదితరులున్నారు.

## రైతుకు నాణ్యమైన కరెంట్ సరఫరా సెస్ లక్ష్యం

**-సెస్ వైస్ చైర్మన్ తిరుపతి**

**-మల్కపేటలో ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం**

కోనరావుపేటరూరల్ ప్రభాతవార్త:

రైతుకు నాణ్యమైన కరెంటు అందించడమే సెస్ ప్రధాన లక్ష ్యమని రాజన్న సిరిసిల్ల జిల్లా సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి అన్నారు. ఆదివారం కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో లో ఓల్టేజ్ సమస్య దృష్టిలో ఉంచుకొని నూతన విద్యుత్ ట్రాన్స్ఫర్మర్ ను అయన ప్రారంభించారు.ఈ సందర్బంగా తిరుపతి మాట్లాడుతూ రైతు కరెంట్ కష్టాలు తీర్చడం లో ముందు ఉంటామని, ఎలాంటి కరెంట్ సమస్యలైనా న్నా, లో ఓల్టేజ్ సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. రైతులకు, వినియోగదారులకు తన తో పాటు సెస్ అధికారులు, సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటారన్నారు. వినియోగదారులు బకాయిలు సకాలం చెల్లించి,సెస్ అభివృద్ధి కి తోడ్పాటు అందించాలని ఆయన కోరారు.అయన వెంట ఉప సర్పంచ్ కట్లే బీరయ్య, సెస్ ప్రతినిధులు ఎక్కల్ దేవి పుట్టయ్య, కుంట వెంకటేశం, వార్డ్ సభ్యులు,సెస్ ఏఈ దివ్య,లైన్ ఇన్స్పెక్టర్ వైకుంఠం ,సెస్ ప్రతినిధులు, రైతులు అంజయ్య,నాగయ్య, పోసయ్య,రాజు, చంద్రయ్య, లచిరెడ్డి, దేవరాజు, దేవయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**

ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో గొల్లపల్లి మండలం లోని దమ్మన్నపేట లో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.ప్రముఖ వైద్యులు, జనరల్ ఫిజిషియన్ డాక్టర్ ఆకుతోట శ్రీనివాస రెడ్డి, డా. ఇనుగుర్తి రాజశేఖర్, డా. ఆగంతం నరేష్, డా. రేగుంట ప్రశాంత్ రోగులను పరీక్షించి బీపీ ,షుగర్,ఈ సిజి,దంత పరీక్షలను నిర్వహించారు.అవసరం ఉన్నవారికి ఉచితంగా మందులను అందజేశారు. 355 మంది రోగులకు ఉచిత చికిత్సలు అందించారు.ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన వైద్యులను గ్రామపంచాయతీ పాలకవర్గం మరియు గ్రామస్తులు శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దమ్మన్నపేట సర్పంచ్ ముదాం గౌతమి జానారెడ్డి, ఉప సర్పంచ్ మామిడిపెల్లి శ్రీమతి రమేష్,రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కందుకూరి కృష్ణారెడ్డి, బీ ఆర్ ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి పాదం తిరుపతి,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## గంధంపల్లిలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

### -నివాళులు అర్పించిన నాయకులు

బయ్యారం,ప్రభాత వార్త, జనవరి **18:**



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని పురస్కరించుకుని టీడీపీ మండల అధ్యక్షులు వల్లమూడి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం గంధంపల్లి సెంటర్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి జిల్లా మాజీ అధ్యక్షులు కొండపల్లి రామచందర్ రావు,ప్రేంచంద్,సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.వర్ధంతి సందర్భంగా పెద్ద సంఖ్యలో అభిమానులు, పార్టీ కార్యకర్తలు తరలివచ్చారు.ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ ప్రజాజీవితంలో రాజకీయ నాయకుడిగానే కాదు,నటుడిగా, ప్రజానాయకుడిగా ఎన్టీఆర్ తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశాడన్నారు.రాజకీయాల్లో తీసుకొచ్చిన మార్పులను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రావి వీరభద్రరావు,వెంకటనారాయణ,పెండ్యాల శ్రీనివాస్ రావు,నామ బాబురావు,శ్రీ హరి,,గంగవత్ ప్రవీణ్,తెలుగు తమ్ముళ్ళు,పార్టీ శ్రేణులు ఘనంగా నివాళులు అర్పించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మహబూబాబాద్ టౌన్,జనవరి18,ప్రభాత వార్త:**



మహబూబాబాద్ మండలంలోని కంబాలపల్లి గ్రామంలో 2006 పదోవతరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదివారం విద్యార్థులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకొని కష్ట సుఖాలు పాలుపంచుకున్నారు. ఉపాధ్యాయులు తమ అనుభవాలను పంచుకున్నారు.అనంతరం పూర్వ విద్యార్థులు ఆడిపాడారు.ఈ కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులతో పాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## చందుర్తిలో స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

చందుర్తి ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి వేడుకలను చందుర్తి మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.స్థానిక బస్టాండ్ ఆవరణలో టీడీపీ మండల అధ్యక్షులు లింగంపల్లి వెంకటి ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లింగంపల్లి వెంకటి మాట్లాడుతూ.. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహానీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. పేదల సంక్షేమం కోసం ఆయన ప్రవేశపెట్టిన పథకాలు నేటికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త పునరంకితం కావాలని కోరారు,ఈ కార్యక్రమంలో పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## కోతులు నియంత్రణకు చర్యలు చేపడతాం సర్పంచ్ పుప్పాల రవీందర్

*నరసింహుల పేట జనవరి 18 ప్రభాతవార్త*

గ్రామంలో కోతుల నియంత్రణ కోసం ప్రత్యేక చొరవ తీసుకొని కోతులు నియంత్రించేందుకు ప్రజలు పాలకవర్గం సహకారంతో కృషి చేస్తానని కుమ్మలమంచ గ్రామ సర్పంచ్ పుప్పాల రవీందర్ అన్నారు. ఆదివారం



కొమ్ములవంచ గ్రామంలో కోతులు నియంత్రణలో భాగంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కోతులు పట్టేందుకు ప్రత్యేక బోనులు ఏర్పాటు చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో కోతుల వలన ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీని నియంత్రణ కోసం ఎంత ఖర్చు అయినా కూడా ప్రజలకు కోతుల బెడద లేకుండా శ్వాసత పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రామ్మూర్తి వార్డు సభ్యులు పృథ్వీరాజ్ భిక్షం వెంకన్న వీరసోములు రాజు మమత మురళి ఉపేంద్ర వెంకటమ్మ జి పి సిబ్బంది షఫీ మల్లయ్య శంకర్ రవీందర్ యాకమల్లు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ ఆట పోటీలలో సత్తా చాటిన మండల కేంద్రం క్రీడాకారులు

*నర్సింహులపేట జనవరి 18 ప్రభాతవార్త*



సంక్రాంతి పండుగ వేడుకల సందర్భంగా మరిపెడ మండలం నీలి కుర్తి గ్రామంలో ఏర్పాటుచేసిన టోర్నమెంట్లో నరసింహుల పేట మండల కేంద్రంలోని చెందిన యూత్ తమ ప్రతమాచాటి మొదటి బహుమతి గెలుపొందడంతో గ్రామస్తులు క్రీడాకారులను అభినందించారు.

## క్రీడల్లో రాణించిన వారికి మంచి భవిష్యత్తు ఎస్సై సురేష్

*నరసింహుల పేట జనవరి 18 ప్రభాత వార్త*

క్రీడల్లో రాణించిన వారికి ప్రభుత్వం నుండి మంచి గుర్తింపు లభిస్తుందని స్థానిక ఎస్సై సురేష్ అన్నారు. ఆదివారం మండలంలోని నరసింహాపురం బంజర గ్రామపంచాయతీ మరియు ముంగిమడుగు గ్రామాల్లో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు పంపిణీ చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని కీడులో నానించిన వారికి ప్రభుత్వం నుండి మంచి గుర్తింపు లభిస్తుందని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాబురావు ఉప సర్పంచ్ మహేష్ ఆర్గనైజేషన్ నరేష్ రఘు నాయకులు వీరన్న వెంకన్న లెనిన్ వార్డు సభ్యులు వీరన్న సురేష్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ నాయకుల పరామర్శన

*ఇనుగుర్తి, జనవరి 18, ప్రభాతవార్త:*



ఇనుగుర్తి మండలం మీట్య తండా గ్రామ సర్పంచ్ భుక్య చిన్ని వెంకన్న మామ భుక్య చీమ్న అనారోగ్యంతో మృతిచెందారు. ఈ సందర్భంగా ఆదివారం నాడు మృతుడి పార్థివదేహానికి ఇనుగుర్తి మండల కాంగ్రేస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా సర్పంచ్ కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతి ప్రకటించారు. కార్యక్రమంలో ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు కూరెల్లి సతీష్, గ్రామ పార్టీ అధ్యక్షులు పడిత నాయక్, చిన్ననాగారం గ్రామ ఉప సర్పంచ్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మనపెల్లి సతీష్, దిశ మెంబర్ గుజ్జునూరి బాబు రావు, కాంగ్రేస్ పార్టీ జిల్లా కార్యదర్శి చిన్నాల కట్టయ్య, ఇనుగుర్తి గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి వల్లంల మురళి, కొయ్యాడి యకాంతం, తదితరులు ఉన్నారు.

## మున్సిపాలిటీ లో గులాబీ జెండా ఎగరవేస్తాం...

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

*తొర్రూరు జనవరి 18 ప్రభాతవార్త*

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తొర్రూర్ మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగరవేస్తామని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు ఆదివారం స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ తొర్రూరు పట్టణ



కేంద్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో దుబ్బతండ సమీపంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కాంగ్రెస్ ఎమ్మెల్యే నిరుపేదలకు ఇవ్వకుండా ఆ కుటుంబాలను ఇబ్బందులు పెడుతున్నారని విమర్శించారు కెసిఆర్ కృషితో పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల కాలంలో ప్రజలకు చేసింది శూన్యమని. ప్రజలు మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ కి బుద్ధి చెప్పాలని అన్నారు. మున్సిపాలిటీలో ఉన్న 16 వార్డులకు 16 కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు కావున నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేసి మున్సిపాలిటీ పై బీఆర్ఎస్ జెండా ఎగురవేయాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు....ఈ కార్యక్రమంలో ,పాలకుర్తి ,రాయపర్తి,కొడకండ్ల,పెద్దవంగర, మండలాల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

## మృతురాలి కుటుంబానికి సాయం

*గూడూరు, జనవరి 18, ప్రభాతవార్త*

మండలంలోని హరిచంద్రు తండా శివారు కొత్త తండాకు చెందిన బోడ బన్నీ ఇటీవల మృతిచెందగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5000లు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బోడ వీరన్న, వార్డు మెంబర్బోడ రాజు, ధర్మసోత్ శిరీష,కొర్ర బాలు, ధర్మసోత్ రమేష్, సుమన్, రవి, కృష్ణ, రాజు, స్వామి, ధరావత్ సుక్కో,ధర్మసోత్ గణేష్, రమేష్ , కొర్ర లాలు, భూక్య రవి , ముడ్ నరేష్, గూగులోత్ బాబు, పెద్ద ఈర్య పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానం

*ఇనుగుర్తి, జనవరి 18, ప్రభాతవార్త:*

ఇనుగుర్తి మండల కేంద్రంలోని అయ్యగారిపల్లి సర్పంచ్గా నూతనంగా ఎన్నికైన మలిశెట్టి శోభన్ ను ఎస్వీఎస్ఎస్ (శ్రీ వివేకానంద సంక్షేమ సంఘం) ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు సర్పంచ్కు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు బాణాల నాగరాజు, ప్రధాన కార్యదర్శి మామిడి శోభన్, కోశాధికారి చాంద్ మాట్లాడుతూ.. చిన్న వయస్సులోనే సర్పంచ్గా బాధ్యతలు చేపట్టిన శోభన్, అయ్యగారిపల్లి గ్రామ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షి ంచారు. అనంతరం సర్పంచ్ మలిశెట్టి శోభన్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో గెలిపించిన అయ్యగారిపల్లి ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు. నిరంతరం పేద, మధ్యతరగతి ప్రజల సమస్యల పరిష్కారం కోసం శ్రమిస్తానని, గ్రామాభివృద్ధే తన లక్ష్ యమని ఆయన పేర్కొన్నారు. ఇదే క్రమంలో వార్డు సభ్యులుగా ఎన్నికైన పడిదెల కరుణాకర్, మామిడి కిరణ్, తండా సంపత్ లను కూడా సంఘం ప్రతినిధులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ సలహాదారులు పెద్దబోయిన రవి, పాయిరాల ప్రభాకర్, గంధసిరి సోమయ్య, యాకన్న మరియు సంఘం బాధ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గాయపడిన వ్యక్తికి ఆర్థిక సాయం

*తొర్రూరు జనవరి 18 ప్రభాతవా*

మండలంలోని గుర్తూరు గ్రామానికి చెందిన మునిగంటి నాగరాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై ఇంటి వద్ద ఉంటున్న బాధితుడికి ఆదివారం తొర్రూర్ మండల స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో రూ . 22వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మండల స్వర్ణకార సంఘం అధ్యక్షుడు మామిండ్లపల్లి నగేష్ మాట్లాడుతూ సంఘ సభ్యులు ఎవ్వరికి ఆపద వచ్చిన ఆదుకుంటామని, బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు. అదేవిధంగా గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు స్పందించి నాగరాజు చికిత్స కోసం ఆర్థిక సాయం చేయాలనుకున్నవారు.ఫోన్ పే, గూగుల్ పే: 9849060776 నంబర్ కు పంపి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని వారి కోరారుఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం గౌరవ అధ్యక్షుడు తంగళ్ళపల్లి విష్ణు, ఉపాధ్యక్షులు పానుగంటి శ్రీనివాస్, ఇటికేల శ్యామ్ సుందర్, ప్రధాన కార్యదర్శి తంగళ్ళపల్లి వెంకన్న, కోశాధికారి పోలోజు బిక్షపతి, ఇటికేల రాధాకృష్ణ,ఇటికెల వేణు, ఎం. రాహుల్, పెందోట కిషన్, అశోక్, రామక్రిష్ణ, రోజా, 3వ వార్డు సభ్యులు బొమ్మగాని వెంకన్న ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ కార్పోరేషన్ స్థలానికి రక్షణేది?!

## షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి గ్రహణం

## అసంపూర్తి నిధుల కేటాయింపే కారణం?

*గూడూరు, జనవరి 18, ప్రభాతవార్త*

నలభైయేళ్ల క్రితం ఒక ప్రత్యేక ప్రయోజనం కొరకు కేటాయించిన ఎస్సీ కార్పోరేషన్ స్థలానికి నేడు రక్షణ లేకుండా పోయింది. విద్యావంతులైన దళిత నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పన లక్ష్యంతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కొరకు ఖరీదు చేసిన స్థలం యేళ్ల తరపబడిగా నిరుపయోగంగా పడి ఉంటున్నది. గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయికి ఎదిగిన గూడూరులో భూముల రేట్లకు రెక్కలొచ్చిన ప్రస్తుత తరుణంలో ప్రధాన రహదారి (ఎన్‌హెచ్) పక్కనే ఉన్న ఈ స్థలం విలువ ఇప్పుడు కోట్లకు చేరింది. ఇక్కడ కట్టాలనుకున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి గ్రహణం పట్టిన పరిస్థితుల్లో ఖాళీగా ఉన్న ఈ స్థలానికి రక్షణ ఎవరన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఈ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ స్థలం చుట్టు పక్కల గృహ నిర్మాణాలు జరుగుతున్న క్రమంలో ఖాళీ స్థలం ఆక్రమణలకు గురయ్యే పరిస్థితి ఉందని గతంలో పలువురు ఆ శాఖ ఉన్నతాధికారుల ధృష్టికి తీసుకువెళ్లారు. ఈ క్రమంలో అధికారులు ఈ స్థలాన్ని పరిశీలించి హద్దులు ఏర్పాటు చేసి స్థలం ఎస్సీ కార్పోరేషన్‌కు చెందనిదిగా పేర్కొంటూ ఒక ఫ్లెక్సీ కూడా ఏర్పాటు చేసి పోయారు. ఆ తర్వాత 2024 డిసెంబర్ 6న మరోమారు ఎస్సీ కార్పోరేషన్ ఇడి శ్రీనివాసరావు ఈ స్థలాన్ని పరిశీలించి కాంప్లెక్స్ నిర్మాణం కొరకు ప్రభుత్వం రూ.25 లక్షలు మంజూరు చేసిందని భవన సముదాయ నిర్మాణ అంచనాల ప్రకారం ఈ మొత్తం సరిపోనందున నిర్మాణ పనులు చేపట్టడం లేదని చెప్పారు. ఇది జరిగి యేడాది కాలం దాటిపోయినా నిధుల కేటాయింపుకు సంబంధించి ఎలాంటి చర్యలకు ముందడుగు పడలేదని తెలుస్తున్నది. వాస్తవంగా ఇక్కడ ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కొరకు 1986లో ఎస్సీ కార్పోరేషన్ ఆధ్వర్యంలో రూ.30 వేలు వెచ్చించి 5 గుంటల స్థలాన్ని ఖరీదు చేసారు. ఆ స్థలంలో పది గదులతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి చర్యలు చేపట్టి పునాదులు కూడా వేసారు. అంతే అప్పటి నుండి కాంప్లెక్స్ నిర్మాణం పునాదులకే పరిమితమైపోయింది.



సంవత్సరాలు గుడుస్తున్నా కాంప్లెక్స్ నిర్మాణం వ్యవహారం పురోగతికి నోచుకోలేదు. దీనిపై పత్రికల్లో కథనాలు కూడా ప్రచురితమయ్యాయి. కాగా పదేళ్ల క్రితం అప్పటి ఈ ప్రాంత ఎంపిటిసి సభ్యురాలు శ్రీలతనాగార్జున ఈ వ్యవహారంపై ధృష్టి సారించి ఎస్సీ కార్పోరేషన్ కార్యాలయంలో దీనిపై కొంత కదలిక తెచ్చారు. అంబేడ్కర్ యువజన సంఘానికి చెందిన ప్రతినిధులు కూడా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు ప్రారంభించాలని పలుమార్లు ఉన్నతాధికారులకు విజ్ఞప్తులు చేసారు. వీటన్నిటి నేపథ్యంలో షాపింగ్ కాంప్లెక్స్ స్థల విషయంలో సంబంధిత అధికారులు ధృష్టి సారించి కొన్ని చర్యలకు శ్రీకారం చుట్టినప్పటికీ నిర్మాణ పనులు మాత్రం నేటికి ప్రారంభం కాలేదు. కనీసం స్థల రక్షణ వైపన్నా అధికారులు ధృష్టి సారించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం ప్రారంభించాలి: అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు వీరస్వామి**

గూడూరులో ఉన్న ఎస్సీ కార్పోరేషన్ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని అంబేడ్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సింగుడాల వీరస్వామి కోరారు. కాంప్లెక్స్ నిర్మాణ స్థలం ప్రస్తుతం విలువగలదిగా మారినందున ఆక్రమణలకు గురయ్యే పరిస్థితి ఉందని అన్నారు. నిధులు సరిపడా కేటాయించి నిర్మాణాలు చేపట్టాలన్నారు. ఈ విషయంలో మరోమారు ఎస్సీ కార్పోరేషన్ రాష్ట్ర అధికారులను కలుస్తామని అన్నారు.

**స్థలం చుట్టూ కంచె వేయిస్తాం:**

ఇడి శ్రీనివాసరావు గూడూరులో జాతీయ రహదారి పక్కనే ఉన్న ఎస్సీ కార్పోరేషన్ స్థలం చుట్టూ కంచె వేయించి రక్షణ కల్పిస్తామని మహబూబాబాద్ ఎస్సీ కార్పోరేషన్ ఇడి శ్రీనివాసరావు తెలిపారు. ప్రస్తుతం కోట్ల విలువ చేసే ఖాళీ స్థలానికి రక్షణ లేకుండా పోతున్నదన్న ప్రశ్నకు సమాధానంగా ఆయన పైవిధంగా స్పందించారు. కాంప్లెక్స్ నిర్మాణానికి రూ.25 లక్షలు నిధులు సిద్దంగా ఉన్నాయని, అయితే కాంప్లెక్స్ నిర్మాణానికి మరో రూ.15 లక్షలు అవసరమున్నందున ప్రభుత్వానికి రాయడం జరిగిందని తెలిపారు. నిధుల కేటాయింపు జరగగానే పనులు ప్రారంభిస్తామన్నారు. ఈలోగా మేడారం జాతర తర్వాత కార్పోరేషన్ స్థలం చుట్టూ ఇనుప ఫెన్సింగ్ వేయించి ప్రభుత్వ స్థలంగా బోర్డు కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు.



## రాబిన్‌హుడ్ ఆర్మీ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణి

*గూడూరు, జనవరి 18, ప్రభాతవార్త*

మండలంలోని గాజులగట్టు శివారు పాటిమీదిగూడెంలో రాబిన్‌హుడ్ ఆర్మీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో వృద్దులకు, చిన్నారులకు దుప్పట్లు పంపిణి చేసారు. ఈమేరకు ఆదివారం ఆ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ఈ కార్యక్రమం పూర్తిగా సేవాభావంతో నిర్వహించడం జరుగుతున్నదని, ఇందు కొరకు వ్యక్తిగత దాతలతో పాటు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వారి సహకారం అందించారని అన్నారు. గిరిజన ప్రాంతాల్లోని నిరుపేద కుటుంబాల వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ మానవీయ విలువలను బలపరచడమే ఈ కార్యక్రమాల లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో రాబిన్‌హుడ్ ఆర్మీ ప్రతినిధి బూసారపు రమేష్, శశికుమార్, ఎలికట్టె వెంకన్న, పడిగె రమేష్, బట్టు సుధీర్, కామగాని చంద్రమౌళి, డిఎస్ బాలు, రవి, కార్తీక్‌లతో పాటు పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## షటిల్ విజేతలకు బహుమతుల పంపిణి

*గూడూరు, జనవరి 18, ప్రభాతవార్త*

మండలంలోని అయోధ్యాపురం గ్రామంలో అక్కడి షటిల్ బ్యాడ్‌మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన షటిల్ టోర్నమెంట్స్‌లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేసారు. మొదటి బహుమతి విజేతకు గ్రామానికి చెందిన దివంగత హోమియో అధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ స్మారకార్థం ఆయన కుమారులు డాక్టర్ త్రినాధ్, డాక్టర్ భరద్వాజ్‌లు షీల్డు, నగదు అందజేయగా ద్వితీయ బహుమతి గ్రహీతలకు గ్రామపెద్ద దివంగత బీరవెల్లి పుల్లారెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారులు బిఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, వేణుమాధవరెడ్డిలు షీల్డు, నగదు అందజేసారు. తృతీయ బహుమతిని గ్రామానికి చెందిన కంకటి ఉప్పలయ్య అందజేసారు. అనంతరం బహుమతి దాతలను నిర్వాహకులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్య సుహాసినిఅభిరాం, ఉపసర్పంచ్ బూరుగు సాయికుమార్, మాజీ సర్పంచ్ తులసీరాంతో పాటు ముక్తేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.






## ఆదివాసీ తెగల సమ్మేళనం సభను విజయవంతం చేయండి, తుడుందెబ్బ

*గంగారం జనవరి 18,ప్రభాతవార్త*

మేడారం లో శ్రీ సమ్మక్క సారక్క బావన్ లో జనవరి 19,సోమవారం నా జరిగే ఆదివాసీ తెగల సమ్మేళనం సభకు భారీగా తరలి రావాలని మహబూబాబాద్ తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు సువర్ణపాక వెంకటరత్నం అన్నారు గంగారం మండలం లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో ఆదివాసులకు ప్రత్యేకమైన హక్కులు, చట్టాలు రూపొందించబడి ఉన్నాయి. ఆదివాసీలు నివసిస్తున్నటువంటి కొండలు, కోనలు, మైదాన ప్రాంతంలో అపారమైన ఖనిజ సంపదతో నిండి ఉన్నాయి. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి ముసుగులో కార్పొరేట్ వ్యవస్థకు ఆదివాసీ ప్రజల నివాస ప్రాంతాలను దార దత్తం చేస్తూ ఆదివాసీలను నిర్వాసితులను చేస్తున్నారు. భారత రాజ్యాంగంలో ఆదివాసీలకు ఎన్ని రక్షణ చట్టాలు ఉన్నప్పటికీ అవి ప్రభుత్వాలకు చుట్టాలుగా మారినాయి అని . ఆదివాసి చట్టాలను ప్రభుత్వాలు మారిన సందర్భాంలో కాలానుగుణంగా సవరణలు చేస్తూ కార్పొరేట్ వ్యవస్థకు అప్పగిస్తూ ఆదివాసులకు మనుగడ లేకుండా చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ భారత రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ చెత్త చట్టాలైనా భూ రెగ్యులేషన్ చట్టం 1970(1/70ట్టి), ద్వారా ఆదివాసీల భూములు గిరిజనేతరుల చేతుల్లోకి పోనివ్వకుండా చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని, పంచాయతీరాజ్ షద్యూల్ ఏరియా విస్తరణ చట్టం 1996పిసా ద్వారా ఆదివాసీ ప్రాంతాలకు స్వయం నిర్ణయాధికారం కలిగి ఉండాలని, 2005 ద్వారా ఆదివాసీ ప్రాంతాలలో వంద శాతం ప్రభుత్వ ఉద్యోగులు ఇవ్వాలని, ఆదివాసి తెగలు సామాజిక, రాజకీయ, ఆర్థిక, సంక్షేమ రంగాలలో అభివృద్ధి సాధించాలని ప్రభుత్వాలు అభివృద్ధి ముసుగులో భారీ, చిన్న ప్రాజెక్టుల వల్ల నిర్వాసితులు కాకుండా గత 30,సంవత్సరాల నుండి ఆదివాసి హక్కుల కొరకు ఎన్నో పోరాటాలు చేసి ప్రస్తుత కాలంలో ఆదివాసీలకు విద్య, ఉద్యోగం, రాజకీయ, ఆర్థిక, సంక్షేమ రంగాలలో లంబాడీల వల్ల రిజర్వేషన్ దోపిడీ జరుగుతున్న తెలంగాణ రాష్ట్రంలో లంబాడీలను షెడ్యూల్ హోదా రద్దు చేయాలని ఉద్యమాలను గ్రామస్థాయిలో చైతన్యం చేస్తు ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలలో సుదూర ప్రాంతాల నుండి వలస వచ్చి అన్యమత ప్రచారాలు నిర్వహించడం ద్వారా సంస్కృతి విధ్వంసం జరుగుతుంది. అన్యమత ప్రచారం జరగకుండా అరికట్టాడానికి, ఆదివాసి సంస్కృతి పరిరక్షణకు కృషి తుడుం దెబ్బ చేస్తుంది.అని మేడారం లో సోమవారం నిర్వహించే ఆత్మీయ సమ్మేళనం తెగల సభను ప్రతి గ్రామం నుండి మేడారం కు తరలి వచ్చి సభను విజయవంతం చేయాలనీ అయన పిలుపునిచ్చారు

## మేడారం వెళ్లేందుకు ఆర్టీసీకి స్థలం సేకరణ

*కొత్తగూడ జనవరి 18 ప్రభాత వార్త :*

మండలంలో ప్రజలకు కొత్తగూడ, గంగారం మండలం ప్రజలు మేడారం వెళ్లేందుకు నర్సంపేట ఆర్టీసీ బస్సులు నడిపేందుకు కొత్తగూడ సర్పంచ్ భాగ్యమ్మ , ఉపసర్పంచ్ శేఖర్ స్థలాన్ని ఆంగడి సెంట్టర్ నుసేకరించారు. మండలాల ప్రజలు మేడారం వరకు సమ్మక్క గద్దెల వరకు వెళ్ళు బస్సులను మహిళలకు ఫ్రీ కల్పించబడును ఉపయోగించుకోగలరు ఈ కార్యక్రమంలో నర్సంపేట డిపో మేనేజర్ గారు రవాణా సౌకర్యాలు కల్పించబడుతుందిఅని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్, గుమ్మడి సమ్మయ్య, ఆర్ సాంబయ్య, కిరణ్ ఆర్టీసీ ఎస్ రవీందర్ ఒరుగంటి కొమ్మాలు తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సమస్యల పరిష్కారానికి పోరాడండి

**జనవరి 18, ప్రభాతవార్త, హనుమకొండ టౌన్ :**

బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ఆదివారం ప్రభుత్వ మాజీ చీఫ్ బి ఆర్ ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ కార్పొరేటర్లతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ గారు కార్పొరేటర్లతో మాట్లాడుతూ...బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల హయాంలో ఓరుగల్లు నగరానికి అనేక కేంద్ర రాష్ట్రాల నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. గ్రేటర్ వరంగల్ పరిధిలో అంతర్గత రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ నిర్మాణాలు, పార్కులు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం కోసం కోట్లాది నిధులను వెచ్చించడం జరిగిందని తెలిపారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో గ్రేటర్ వరంగల్ కు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చేసింది ఏమీ లేదని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన నిధులతోనే ఇప్పటివరకు అభివృద్ధి పనులు చేశారని అన్నారు. రానున్న రోజుల్లో కార్పొరేషన్ వేదికగా స్థానిక సమస్యల పరిష్కారాన్ని కోసం పోరాడాలని సూచించారు. నగరవాసులకు తాగునీరు సక్రమంగా అందేలా చూడాలని, పారిశుద్ధం, వీధి దీపాల నిర్వహణ, స్థానిక మౌలిక వసతులు కల్పనలో ఎటువంటి అంతరాయాలు, లోపాలు లేకుండా చూసుకోవాలని సూచించారు. అనునిత్యం ప్రజల మధ్యలో ఉండే, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకులను ప్రజలు ఎల్లప్పుడూ



గుర్తుపెట్టుకుంటారని తెలిపారు. ప్రతిపక్ష పార్టీ ప్రతినిధులుగా ప్రజా సమస్యలపై పోరాడితే ప్రజల నుంచి ఆదరణ తప్పకుండా ఉంటుందని, సమస్యలు సైతం పరిష్కారం అన్నారు. మున్సిపల్ ఎన్నికలకు సమాయత్తం అవుదాం అని పిలుపునిచ్చారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటుతామని విశ్వాసం వ్యక్తం చేశారు. గ్రేటర్ వరంగల్ మేయర్ రిజర్వేషన్ ఖరారైన విషయంపై చర్చించారు. మున్సిపల్, గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ వైపు నిలుస్తారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. గ్రేటర్ వరంగల్ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకునేందుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. సమావేశంలో కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, సంకు నర్సింగరావు, సోదా కిరణ్, ఇమ్మడి లోహిత రాజు, నాయకులు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పరకాల రహదారులు లారీల మయం

**ఇళ్లకు వెళ్లాలంటే భయం**

**అడ్డగోలుగా దుమ్ము ధూళీ**

**(పరకాల ప్రభాత వార్త)**

పరకాల నియోజకవర్గ కేంద్రం పరిధిలోని ప్రధాన రహదారులన్నీ లారీలు, భారీ వాహనాల మయంగా మారాయి. ఆ రోడ్డుపై ఇళ్ళకు వెళ్లాల్సిన వారు అపారమైన అడ్డగోలు దుమ్ము, ధూళీతో జంకుతున్నారు. నిత్యం రాత్రి పగలు తేడా లేకుండా ప్రధాన రహదారులపై భారీ వాహనాలు రాకపోకలు కొనసాగిస్తుంటాయి. ఆ రహదారులకు ఇరువైపుల దుకాణ సముదాయాలు, షాపింగ్ కాంప్లెక్స్ లు, నివాస గృహాలు ఉంటాయి. వాహనాల రద్దీతో లేస్తున్న దుమ్ముతో దుకాణ దారులు, గృహస్తులు పలుమార్లు శుభ్రపరుచుకోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సముదాయాల్లోనే హోటళ్ళు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లు అనేకంగా ఉన్నాయి. వాహనాల రద్దీ కారణంగా ఏర్పడుతున్న దుమ్ము ధూళీ కాలుష్యంతో ఆహార పదార్థాలు కలుషితం అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి. నిత్యం బాగా లారీలు, ఇసుక ట్రాక్టర్లు, సరుకు రవాణా వాహనాలు ఇతరత్రా సరుకు రవాణా వాహనాలు వేల సంఖ్యలో తిరుగుతూ



ఉంటాయి. దాంతో ప్రజలు తప్పనిసరిగా వాడాల్సిన పరిస్థితి నెలకొంది. అలాగే పరకాల పురపాలక పురవీధుల్లో సైతం ట్రాక్టర్లు అతివేగంతో తిరుగుతూ అపార కాలుష్యాన్ని కలిగిస్తున్నాయి. దీంతో జనం బెంబేలెత్తుతున్నారు. ఉదయం పూట విద్యార్థులు పాఠశాలలకు వెళ్లే సమయంలో ఆ వాహనాలు ఆటంకంగా పరిణమిస్తున్నాయి. అలాగే ప్రమాదాలు సంభవించిన ఉదంతాలు కూడా ఉన్నాయని స్థానికులు భీతిల్లుతున్నారు. అలాంటి భారీ వాహనాలను కట్టడి చేయాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటం విమర్శలకు తావిస్తోంది.

# దేశ వ్యాప్తంగా కమ్యూనిస్టు లు ఐక్యం కావాలి

**యంసిపిఐ (యు) పోలిట్బ్యూరో విస్తృత సమావేశం**

**జనవరి 18, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:అంతర్జాతీయ, జాతీయ పరిస్థితుల నేపథ్యంలో నేడు ప్రపంచ వ్యాప్తంగా, దేశంలో కమ్యూనిస్టు వామపక్ష శక్తుల ఏకీకరణ కావాల్సిన చారిత్రక నేపథ్యం ఏర్పడింది అని !!యంసిపిఐ (యు) జాతీయ నేతలు మద్ది కాయల అశోక్ ఓంకార్. కుల్దీప్ సింగ్ లు పిలుపునిచ్చారు. 2026 జనవరి 17,18 తేదీలలో హైదరాబాద్ ఓంకార్ భవన్ బాగ్ లింగం పల్లి లో యంసిపిఐ(యు) పోలిట్బ్యూరో విస్తృత సమావేశం కామ్రేడ్ కుల్దీప్ సింగ్ అధ్యక్షతన జరిగింది అని ఎం సిపిఐ (యు) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాదగోని రవి స్థానిక ప్రభాతవార్తకు తెలియజేశారు. ఈ సందర్భంగా సమావేశం ఈ క్రింది నిర్ణయం లు చేసింది అని ఆయన తెలిపారు. 1) 2018 నుంచి కొన్ని స్వల్ప భిన్నాభిప్రాయాలు కలిగి వేరు వేరు ఆర్గనైజేషన్ గా పని చేసిన పార్టీ ఈ సమావేశం లో ఒకే ఆర్గనైజేషన్ గా ఏర్పడాలని దానిలో భాగంగా 2026 ఫిబ్రవరి 23 ,24 తేదీలలో రాజస్థాన్ రాష్ట్రం జోద్ పూర్ లో ఆలిండియా ఐక్య కన్వెన్షన్ నిర్వహించాలని ఈ కన్వెన్షన్ కు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, బీహార్ పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, రాజస్తాన్, కేరళ, తమిళనాడు రాష్ట్రాల నుంచి 200 మంది ప్రతినిధులను సమావేశం ఎంపిక చేసింది. 2) దేశ వ్యాప్తంగా కమ్యూనిస్టు వామపక్ష శక్తులను ఏకీకరణ చేసే పనిని వేగవంతం చేయాలని వర్గ, సామాజిక ప్రజా పోరాటాల ను బలోపేతం చేయడం ద్వారా దేశం లో మనువాద ఫాసిస్టు కార్పోరేట్ ఆర్థిక నియంతృత్వ శక్తులను ఓడించాలని సమావేశం పిలుపునిచ్చింది. 3) అమెరికా సామ్రాజ్యవాద విధానం తన స్వంత దేశంలో సైతం ప్రజలు వ్యతిరేకంగా ఏకం అవుతున్న సందర్భంగా ఆ దేశం లో మరియు సామ్రాజ్య వాద పెట్టుబడి దారీ దేశాల్లో వచ్చిన సంక్షోభం ను తెలివిగా పెట్టుబడి దారీ వ్యవస్థ కు సామ్రాజ్య వాదానికి నాయకత్వం వహిస్తున్న అమెరికా దేశ అధ్యక్షుడు ట్రంప్ పక్క దారి పట్టిస్తూ వివిధ వర్తమాన అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ప్రత్యక్ష పరోక్ష జోక్యం తో వాటి సహజ వనరులపై గుత్తాధిపత్యం కోసం యుద్ధాలను సృష్టిస్తోంది అని అందులో భాగంగానే వెనుజువెలా దేశ అధ్యక్షుడు అతని సతీమణి ని అమెరికా తన కస్టడీలో పెట్టుకోవడం, రష్యాపై కవ్వింపు కు దిగడం ఇరాన్ పై కయ్యానికి కాలు దువ్వడం, సిరియా పై దాడులు చేయడం పాకిస్థాన్ ను ప్రేరేపించి భారత్ పై ఉసిగొల్పే విధానం అంతా సామ్రాజ్య వాద సంక్షోభం లో బాగంగా పతనం అవుతున్న పెట్టుబడి దారీ సమాజం ను గుర్తించాలని సమావేశం పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో కమ్యూనిస్టు వామపక్ష శక్తుల ఐక్యత ఏకైక మార్గం అని సమావేశం పిలుపునిచ్చింది. ఈ సమావేశం లో యంసిపిఐ (యు) జాతీయ నేతలు వల్లెపు ఉపేందర్ రెడ్డి, తెలంగాణ, కిరణ్ జిత్ సింగ్ షేఖాన్, ప్రేం సింగ్ భంగ్ పంజాబ్, కాటం నాగభూషణం ఆంధ్రప్రదేశ్, అనుబవ్ దాస్ శాస్త్రి ఉత్తరప్రదేశ్, రాంపాల్ షైనీ, మహేందర్ నేహా, నదీం ఖాన్ రాజస్తాన్, భూప్ నారాయణ సింగ్, మనోరంజన్ ఠాకూర్ బీహార్, డెన్నిస్, దామోదర్ ఉన్ని కృష్ణన్ పొట్టి కేరళ పాల్గొన్నారు.



## మున్సిపల్ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరడం ఖాయం

**బిజెపి రాష్ట్ర నాయకుడు డాక్టర్ కాళీ ప్రసాద్ రావు**



**పరకాల జనవరి 18 (ప్రభాత వార్త)**

పరకాల మున్సిపాలిటీలో బీజేపీ జెండా ఎగురవేయడమే లక్ష ్యంగా కార్యకర్తలు, నాయకులంతా పనిచేయాలని బీజేపీరాష్ట్ర నాయకుడు డాక్టర్ కాళీ ప్రసాద్ రావు పిలుపునిచ్చారు. ఆదివారం పరకాల పట్టణ బీజేపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పరకాల పట్టణంలో బీజేపీకి పూర్వం నుంచే బలమైన ప్రాబల్యం ఉందని, "పరకాల అంటేనే బీజేపీ" అనే స్థాయిలో పార్టీకి గుర్తింపు ఉందని అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించి చైర్మన్ పదవిని కైవసం చేసుకోవాలని ఆకాంక్షి ంచారు. ఈ సమావేశంలో కాచం గురు ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంత్ లాల్, పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘ పురుషోత్తం, మాజీ ప్రజా ప్రతినిధులు చందుపట్ల రాజేందర్ రెడ్డి, కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణ చారి, సిరంగి సతీష్ కుమార్, మార్త రాజభద్రయ్య, ధర్నా నారాయణదాసు, బండి రవి, దగ్గు విజేందర్ రావు, ఎర్రం రామన్న, పాలకుర్తి తిరుపతి, బాసాని సోమరాజు, మేకల రాజవీరు, మిడిదొడ్డి నరేష్, ఆకుల రాంబాబు, దంచనాల కిరణ్, వేముల సదారాణి, వెలిశెట్టి శారద, ఆకుల రాంబాబు, కానుగుల గోపీనాథ్, మెంతుల సురేష్, పాలకుర్తి ప్రతాప్, పైండ్ల రంజిత్, గాజుల రంజిత్, బూత్ అధ్యక్షులు మరాఠీ నర్సింగ్, ఆకుల శ్రీధర్, ముత్యాల దేవేందర్, దాసరి వెంకన్న, తడక విక్రం, వెనిశెట్టి రాజేష్, తడక విక్రమ్, ఉడుత చిరంజీవి, దామ సతీష్, వెల్దండి హేమంత్, సారంగ నరేష్, సంగా నరేష్, పల్లె బోయిన భద్రయ్య, సాదా మధుకర్, కృపెందర్ రెడ్డి, మేకల ప్రవీణ్, బీరం రాజిరెడ్డి, సారంగా నరేష్, వేముల అశోక్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హనుమకొండకు విచ్చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ఘన స్వాగతం

**జనవరి 18, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**



:మేడారం జాతర సందర్భంగా ఆదివారం మేడారంలో నిర్వహించనున్న కాబినెట్ సమావేశం, ఆలయ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల నిమిత్తం హనుమకొండకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హనుమకొండ లోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక రోడ్లు, భవనాల అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా చర్చించారు. నియోజకవర్గంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, ప్రధాన రహదారుల విస్తరణ, అంతర్గత రోడ్ల అభివృద్ధి, ప్రభుత్వ భవనాల నిర్మాణం, పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనుల వేగవంతం వంటి అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మేడారం జాతర ప్రపంచ ప్రఖ్యాత గిరిజన జాతరగా గుర్తింపు పొందిందని, అలాంటి పవిత్ర కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తూ కాబినెట్ సమావేశాన్ని మేడారంలో నిర్వహించడం చారిత్రాత్మక నిర్ణయమని ఎమ్మెల్యే నాయిని అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ప్రతిపాదిత అభివృద్ధి పనులను ప్రాధాన్యతా క్రమంలో చేపడతామని, అవసరమైన నిధులు మంజూరు చేసి పనులు వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకటరామ్ రెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వరరావు, కార్పొరేటర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.